# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 96 | శనివారం 5-04 -2025 | పేజీలు : 12 | వెల-6


## సచివాలయంలో అగ్ని ప్రమాదం



**రెండో బ్లాక్ బ్యాటరీ రూమ్‌లో మంటలు** 2లో

**బ్యాటరీల నిర్వహణ లోపమే కారణం**

**ఆ బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి, హెూంమంత్రి చాంబర్లు**

**పరిశీలించిన సీఎం చంద్రబాబు**

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. రెండో బ్లాక్‌లోని కంప్యూటర్ వ్యవస్థకు సంబంధించిన బ్యాకప్ బ్యాటరీ రూమ్‌లో మంటలు చెలరేగి, దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. సచివాలయంలోని ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపకశాఖ సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటల్ని అదుపు చేశారు. దాదాపు 60 బ్యాటరీలు కాలిపోవడంతో రెండో బ్లాక్ కింద, పై అంతస్తులకు పొగ అలుముకుంది. ఆ బ్లాక్ అంతా బ్యాటరీలు కాలిపోయిన వాసన రావడంతో ఉద్యోగులు, సందర్శకులు ఇబ్బంది పడ్డారు. దీంతో రెండో బ్లాక్ ఉద్యోగులకు సెలవు ప్రకటించారు. కాగా, రెండో బ్లాక్‌లోనే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు కేశవ్, అనిత, నారాయణ, రామనారాయణరెడ్డి, మనోహర్, దుర్గేష్ చాంబర్లు ఉన్నాయి. పోలీస్, ఎస్పీఎఫ్, అగ్నిమాపక శాఖ






# ప్రతి నియోజకవర్గానికీ

# మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయన్నారు. మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని సూచించారు. ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలన్నారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. విద్య, వైద్య రంగాలు తమ ప్రాధాన్యాలని, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలందేలా చూడాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా సీఎం సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లను

**100 నుంచి 300 పడకలతో ఏర్పాటు**

**పీపీపీ పద్ధతిలో నిర్మాణానికి చర్యలు**

**గేట్స్ ఫౌండేషన్ సహకారంతో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి**

**అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి** 2లో

**కొత్తగా 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లు**

**ఆరోగ్య శాఖపై సమీక్షలో చంద్రబాబు**

## అకాల వర్షాలతో రైతన్నలకు నష్టం

**మండువేసవిలో గాలివాన**

**దెబ్బతిన్న మామిడి, అరటి తోటలు**

**వరి, మొక్కజొన్న పంటలకూ నష్టం**

**అనంతపురం జిల్లాలో 2.15 కోట్ల నష్టం**

**విజయవాడ పరిసరాల్లోనూ వానదెబ్బ**

**మరో 3 రోజులు వర్షసూచన**



## పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా

**నన్ను గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానన్న మంత్రి**

**నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడి**

**ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన**

**సరిగ్గా ఏడాది తర్వాత ప్రారంభోత్సవం చేస్తామని హామీ**



### ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యపై స్పందించిన

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రాజమహేంద్రవరంలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి బలవన్మరణం దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆమె ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యార్థిని సూసైడ్ నోట్ ప్రకారం ఇప్పటికే ఆసుపత్రి ఏజీఎం దీపక్‌ను పోలీసులు అరెస్టు చేశారని పవన్ చెప్పారు. రాష్ట్రంలోని విద్యార్థినులు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థిని నాగాంజలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



## పదేళ్లు..

## 20 వేల కోట్లు!



**బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూముల అమ్మకాల తీరిది..**

**పర్యావరణ విధ్వంసం, జల వనరుల నిర్మూలన**

**ఆకాశహర్మ్యాలతో కాలుష్య, ట్రాఫిక్ సమస్యలు**

**అప్పటి లెక్కలన్నీ తీస్తున్న రేవంత్ సర్కార్**

**ప్రజల ముందుంచి బీఆర్ఎస్‌ను నిలదీయాలని యోచన**

**కేటీఆర్ 'భూములు వెనక్కి' వ్యాఖ్యలపై గరంగరం**

**వెనక్కి తీసుకుంటామంటే పరిశ్రమలెలా అని ప్రశ్న**

**హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతింటుందని ఆందోళన** 2లో

'రేవంత్ మాటలునమ్మి 400 ఎకరాల భూమిలో అంగుళం కూడా కొనకండి. మూడేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది మేమే. అప్పుడు ఆ భూముల్ని వెనక్కి తీసుకుంటాం. కాంగ్రెస్ సర్కార్ చెప్పిందని ఎవరైనా కొంటే డబ్బులు నష్టపోతారు" అంటూ గురువారం మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడుతున్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూముల అమ్మకాలపై వివరాలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆయా భూముల అభివృద్ధి క్రమంలో జరిగిన పర్యావరణ విధ్వంసం, గుట్టలు, నీటి వనరుల నిర్మూలన వంటి వివరాలనూ తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే, బీఆర్ఎస్ పార్టీ

# ప్రతి నియోజకవర్గానికీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

బలోపేతం చేయడం, కొత్తగా మరో 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్యుల ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచాలని, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలు అప్‌గ్రేడ్ చేయాలని ఆదేశించారు.

**కుప్పంలో డిజిటల్ సర్వేపై ఆరా** కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ సర్వే సెంటర్ పురోగతిని సీఎం అడిగి తెలుసుకున్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఇది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ సర్వే సెంటర్ దోహదపడతుందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయని,

టీబీ ఎలిమినేషన్ కింద 82,693 మంది గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలిందన్నారు. రాష్ట్రంలో 95.60 శాతం జనన, మరణాల నమోదు జరిగిందని, 13,26,621 శిశు ఆధార్‌లు జారీ అయ్యాయని వివరించారు.

**సీఎంను కలిసిన బాల పురస్కార్ గ్రహీత**
**జెస్సీరాజ్‌ను అభినందించిన చంద్రబాబు** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీరాజ్ సీఎం చంద్రబాబును శుక్రవారం సచివాలయంలో కలిశారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ చాంపియన్‌షిపలో తాను సాధించిన విజయాలను సీఎంకు వివరించారు. ఈ పోటీల్లో జెస్సీరాజ్ రెండు బంగారు, ఒక వెండి, ఒక కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు. జెస్సీరాజ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించిన సీఎం ఆమెను అభినందించారు

# సచివాలయంలో అగ్ని ప్రమాదం

ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బ్యాటరీల నిర్వహణ లోపంవల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటన జరిగినప్పుడు ఆ బ్లాక్‌లో ఫైర్ అలారం మోగలేదని నిర్ధారించారు.

**భద్రతా ప్రమాణాలపై ఆడిట్** అగ్ని ప్రమాద ప్రదేశాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముకేషకుమార్‌మీనాతో కలిసి రెండో బ్లాక్‌ను సందర్శించిన సీఎం.. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమయంలో చోటు చేసుకుందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. అనంతరం మొదటి బ్లాక్‌లో ఉన్న మరో బ్యాటరీ రూమ్‌ను సీఎం పరిశీలించారు.

**అన్ని కోణాల్లో విచారణ: అనిత** ప్రమాదంపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేయిస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. తగలబడిన బ్యాటరీ రూమ్‌ను పరిశీలించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'తెల్లవారుజామున 6.30గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందడంతో 3నిమిషాల్లోనే అగ్నిమాపక సిబ్బంది శకటంతో వచ్చి, 10 నిమిషాల్లో మంటల్ని అదుపు చేశారు. తగలబడిన బ్యాటరీ రూమ్ నుంచి పొగ పై ఫ్లోర్‌లోకి వెళ్లడంతో అక్కడ ఏసీలు, బ్యాటరీలు కూడా కాలినట్లు కనిపిస్తున్నాయి. జీఏడీ, సీఆర్‌డీఏ అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై అన్ని కోణాల్లో కూలంకుషంగా విచారణ చేసి, నివేదిక ఇవ్వాలని పోలీసశాఖను ఆదేశించాం. పోలీస్, ఫోరెన్సిక్ నివేదికల ఆధారంగా తదుపరిచర్యలు తీసుకుంటాం. సచివాలయంలో ఫైర్ అలారం ఎక్కడెక్కడ పని చేయట్లేదో ఫైర్ ఆడిట్ చేయించి, నివేదిక తీసుకుంటాం. రానున్న కాలంలో ఇలాంటి సమస్య తలెత్తకుండా, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జీఏడీ అధికారులను ఆదేశించాం' అని చెప్పారు.

**ఆగమేఘాల మీద చెత్త తొలగింపు** రెండో బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను పరిశీలించిన తర్వాత మొదటి బ్లాక్‌లోని సీఎంఆర్‌ఎఫ్ విభాగాన్ని సీఎం సందర్శించారు. అక్కడున్న ఫైళ్లను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి అపరిశుభ్రత, సచివాలయంలో అక్కడక్కడా చెత్త పేరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో చెత్త కనిపించకూడదని, 24గంటల్లో తొలగించాలని ఆదేశించారు. దీంతో సచివాలయ శానిటేషన్ సిబ్బంది ఆఘమేఘాల మీద బ్లాకుల్లో, ప్రాంగణంలో చెత్తను ఎత్తించి, ట్రాక్టర్లతో బయటికి తరలించారు

# పదేళ్లు.. 20 వేల కోట్లు!

కార్యాలయం సహా అస్మదీయ సంస్థలకు ఎంత విలువైన భూముల్ని కారుచౌకగా కేటాయించిందీ వివరాలను వెలికి తీస్తున్నట్లు చెబుతున్నారు. ఈ వివరాలన్నిటినీ ప్రజల ముందు పెట్టాలని, కేసీఆర్ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూముల అమ్మకాన్ని ప్రధాన ఆదాయ వనరుగా ఎలా మార్చుకున్నదీ ప్రజలకు వివరించే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు, ఒక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేటాయించిన భూములను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెనక్కి తీసుకుంటామని చెబితే రాష్ట్రానికి పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి వ్యాఖ్యలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ వ్యాఖ్యలకు ఆదిలోనే చెక్ పెట్టాలని, అప్పుడు మాత్రమే హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ తదితర సంస్థల ద్వారా జరిగే ప్రభుత్వ భూముల అమ్మకాల పట్ల కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని కలిగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. లేకపోతే, ప్రభుత్వ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రభుత్వ పెద్దలు భావిస్తునట్లు తెలుస్తోంది. వీటికితోడు, కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన ప్రభుత్వ భూముల అమ్మకాలు, పర్యావరణ విధ్వంసం తదితర వివరాలను బయటపెట్టి.. ఇప్పుడు ఆ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకోవచ్చా!? అంటూ బీఆర్‌ఎస్ నేతలను నిలదీయాలని ఆలోచిస్తున్నారు.

**పదేళ్లలో రూ.20 వేల కోట్లకుపైగా ఆదాయం**బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ భూములను అమ్మేసి రూ.20 వేల కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించినట్లు ప్రభుత్వం లెక్కలు తీసింది. వీటిలో కోకాపేట, నియో పొలిస్ వంటి ప్రాంతాలు అత్యంత విలువైనవే కాకుండా అక్కడ కొండలు, గుట్టలు, చెట్లు, పొదలనూ తొలగించారని సమాచారం సేకరించింది. తన పాలనలో కేసీఆర్ కూడా రాష్ట్ర బడ్జెట్‌కు వాణిజ్య పన్నులు, లిక్కర్ అమ్మకాలతోపాటు ప్రభుత్వ భూముల అమ్మకాన్నే ప్రధాన ఆదాయ వనరుగా ఎంచుకున్నారంటూ గణాంకాలు సేకరించింది. 2015 నుంచి 2024 వరకు టీజీఐఐసీ భాగస్వామ్యంతోనూ, ప్రభుత్వమే నేరుగానూ సుమారు 342 ఎకరాల భూమిని వేలం వేసి.. రూ.9,031 కోట్ల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుందని నివేదిక సిద్ధం చేసింది. వాస్తవానికి, 650 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని వేలం పెట్టగా.. అందులో 342 ఎకరాల భూముల అమ్మకం మాత్రమే జరిగిందని, న్యాయపరమైన చిక్కులు, ఇతర కారణాలతో మిగిలిన భూమి అమ్మకం పెండింగ్‌లో పడిందని గుర్తు చేసింది. ఇక, 2018 నుంచి 2024 వరకు హెచ్‌ఎండీఏ ద్వారా ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేసి.. 1,445 ప్లాట్ల (7,81,612 చదరపు గజాలు)ను విక్రయించిందని, తద్వారా, రూ.11,875 కోట్ల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుందని సమాచారం సేకరించింది. వీటిలో కోకాపేట, నియో పొలిస్, బాచుపల్లి, మేడిపల్లి, మోకిల తదితర అత్యంత విలువైన భూములూ ఉన్నాయని పేర్కొంది. వెరసి, ప్రభుత్వ స్థలాల అమ్మకాల ద్వారా రూ.20,906 కోట్ల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుందని పేర్కొంది. హెచ్‌ఎండీఏ ద్వారా అమ్మిన ప్లాట్లలో ప్రభుత్వ భూములతోపాటు అసైన్డ్, ల్యాండ్ పూలింగ్ స్కీం ద్వారా సేకరించిన భూములూ ఉన్నాయి.

**అన్నీ హాట్ కేక్ భూములే!** హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ ద్వారా, ప్రభుత్వమే నేరుగానూ అమ్మిన భూములన్నీ బాగా డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోనే ఉన్నాయి. కోకాపేట, గచ్చిబౌలి, బుద్వేలు, పుప్పాలగూడ, మణికొండ, నార్సింగి, నియో పోలిస్ వంటి ప్రైమ్ ఏరియాల్లోనే ఈ భూములున్నాయి. కోకాపేటలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన భూమి రూ.వందల కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఇలా ప్రైమ్ ఏరియాల్లో ప్రభుత్వ భూములను తెగనమ్మిన బీఆర్‌ఎస్ నాయకత్వం.. ఆయా ప్రాంతాల్లో పర్యావరణకూ పాతరేసిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అవసరానికి మించి ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చి పర్యావరణంతోపాటు కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలనూ సృష్టించారని తప్పుబడుతున్నారు. కోకాపేట వంటి ప్రాంతాల్లో అదనంగా పదుల అంతస్తుల్లో భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి మరీ ప్రభుత్వ భూములను గత ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని గుర్తు చేస్తున్నారు. ఈ అంశాలన్నీ సవివరంగా ప్రజల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ పెద్దలు కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు

# అకాల వర్షాలతో రైతన్నకు నష్టం

మండు వేసవిలో అకాల వర్షాలు అన్నదాతలను కుదేలు చేశాయి. గురువారం రాత్రి, శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అక్కడక్కడ మామిడికాయలు గాలివానకు రాలిపోగా, అరటితోటలు నేలకొరిగాయి. కోతకు వచ్చిన వరి, మొక్కజొన్నతో పాటు కర్బూజ, దోస, చీనీ, కళింగర వంటి పంటలు దెబ్బతిన్నాయి. ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.2.15 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. విజయవాడ చుట్టు పక్కల ప్రాంతాల్లో మామిడి, అరటి పంటలు దెబ్బతిన్నాయి. గురువారం రాత్రి, శుక్రవారం తెల్లవారుజామున రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. 23 ప్రాంతాల్లో 50 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. నంద్యాల జిల్లా మద్దూరు, ప్రకాశం జిల్లా రాళ్లపల్లిలో అత్యధికంగా 111.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. కడప జిల్లా కలసపాడులో 110.7, నంద్యాల జిల్లా పెరుసోమలలో 107, శ్రీసత్యసాయి జిల్లా కొండకమర్లలో 101 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాయలసీమ, కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. సముద్రాల నుంచి వచ్చే తేమగాలులు, వాయవ్య భారతం నుంచి వీచే పొడిగాలుల కలయికతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. మరోవైపు మన్యం జిల్లా జియ్యమ్మవలసలో 39.9 డిగ్రీలు, తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో 39.2 డిగ్రీలు, శ్రీకాకుళం జిల్లా కొల్లివలసలో 39.1 డిగ్రీల గరిష్ట ఉషో?గ్రతలు నమోదయ్యాయి.

**అనంతలో భారీ నష్టం** అనంతపురం జిల్లాలో గాలివానకు రూ.2.15 కోట్లకుపైగా విలువైన పంటలు దెబ్బతిన్నాయి. తాడిపత్రి, యల్లనూరు, గార్లదిన్నె, కంబదూరు, శింగనమల, బుక్కరాయసముద్రం, ఆత్మకూరు, అనంతపురం రూరల్, పెద్దవడుగూరు, కూడేరు, పెద్దపప్పూరు మండలాల్లో 55 మంది రైతులకు చెందిన 60.77 హెక్టార్లల్లో రూ.1.24 కోట్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో అరటి, కర్బూజ, చీనీ, కళింగర పంటలు ఉన్నాయి. శెట్టూరు, నార్పల, గార్లదిన్నె, అనంతపురం రూరల్ మండలాల్లో 71 మంది రైతులకు సంబంధించి 114 హెక్టార్లల్లో రూ.91.84 లక్షల విలువైన మొక్కజొన్న, వరి పంట నష్టం జరిగింది. జిల్లాలోని 30 మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా శింగనమలలో 70.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. తాడిపత్రి, అనంతపురం మండలాల్లో 48.4, కంబదూరులో 42.4, గార్లదిన్నెలో 39.4, రాప్తాడులో 32.4, పుట్లూరులో 32.0, ఆత్మకూరులో 30.4, యాడికిలో 30.0 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**విజయవాడలో విస్తారంగా** విజయవాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. విజయవాడ నగరంలో రహదారులపై నీరు నిలిచిపోయింది. అకాల వర్షం నగరాన్ని ముద్ద చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో పంటలకు నష్టం చేకూర్చింది. విజయవాడ రూరల్ మండలంలో నష్టం ఎక్కువగా జరిగింది. అసలే పూత ఆలస్యం కావడంతో మామిడి రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇప్పుడిప్పుడే కాయలు దశకు తోటలు చేరుకున్నాయి. గాలివానకు రూరల్ మండలంలో 50 ఎకరాల్లో తోటలకు నష్టం వాటిల్లినట్టు ఉద్యానవన శాఖ అధికారులు నిర్ధారించారు. పది శాతం మామిడికాయలు గాలివానకు రాలిపోయాయి. జిల్లాలో అక్కడక్కడ గెలలు ఉన్న అరటి చెట్లు నేలపై పడటంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. రూరల్ మండలంలో ఆరబెట్టిన 1000 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసి ముద్దయింది. జి.కొండూరు మండలంలో మిర్చి రైతులకు స్వల్ప నష్టం వాటిల్లింది. కొన్ని చోట్ల మిర్చి కల్లాల్లో తడిసిపోయింది.

**అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు**
రానున్న మూడు రోజులు అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శనివారం అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆదివారం ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల, కాకినాడ జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు, సోమవారం అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

# బర్డ్ ఫ్లూతో జాగ్రత్త

**ముందస్తు చర్యలు తీసుకోండి**
**కేసులు, మరణాలు నమోదు కావద్దు**
**నరసరావుపేటలో బాలిక మృతిపై**
**ఐసీఎంఆర్ బృందం అధ్యయనం**
**వారితో సీఎం చంద్రబాబు సమీక్ష**





రాష్ట్ర వ్యాప్తంగా బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలతో కేసులు, మరణాలు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలతో ఇటీవల బాలిక మృతి చెందిన ఘటనపై అధ్యయనం కోసం రాష్ట్రానికి వచ్చిన ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) ప్రతినిధుల బృందంతో శుక్రవారం సచివాలయంలో సమీక్ష చేశారు. నరసరావుపేటలో పర్యటన అనంతరం సీఎంను కలిసిన ఐసీఎంఆర్ బృందం బాలిక మృతికి గల కారణాలను వివరించింది. బాలిక నుంచి సేకరించిన నమూనాల్లో హెచ్5ఎన్1 లక్షణాలు బయటపడినప్పటికీ, ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతి చెందడానికి దారి తీశాయని బృందం సభ్యులు చెప్పారు. ఉడికించిన మాంసం తినడం, చిన్నారి కావడంతో వ్యాధి నిరోధకశక్తి లేకపోవడం, లెఫ్టోస్పిరోసిస్, అపరిశుభ్ర వాతావరణం కూడా మృతికి కారణాలుగా తమ అధ్యయనంలో తేలిందన్నారు. ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని భరోసా ఇచ్చారు. ఇలాంటి వాటిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో యాంటీవైరల్ డ్రగ్స్ సిద్ధం చేశామని అధికారులు తెలిపారు

# పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే నిలబెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలో నిర్వహించిన 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని లోకేశ్ చెప్పారు. నియోజకవర్గంలో 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరి ప్రజలకు తాను ప్రత్యేకంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి, వచ్చే ఏడాది సరిగ్గా అదే తేదీన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. 'ఎన్టీఆర్ సంజీవని' పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినిక్‌లు ఏర్పాటు చేసిన విషయం గుర్తుచేశారు. దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సతో పాటు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని వివరించారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేసినట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



**అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క .నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం...**
**వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..**
**వర్షం వలన నష్టపోయిన పంటను అంచనా వేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు...**
**వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫోన్ చేసి జరిగిన నష్టం గురించి వివరించి తక్షణ నష్ట పరిహారం కావాలని కోరారు...**
**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, జరిగిన పంట నష్టానికి నష్ట పరిహారం అందిస్తాం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం...**
**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క రైతులకు భరోసా ఇచ్చారు**



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 4 పల్లె వెలుగు** శుక్రవారం రోజున గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి మరియు చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష? ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారికి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని అమృతండ, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మరియు తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.





# విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రొద్దుటూరు డిప్యూటీ డీఈవో మీనాక్షి గారిని వెంటనే సస్పెండ్ చేయాలని

## విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈవో కార్యాలయం వద్ద నిరసన

**ప్రొద్దుటూరు ( పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 4** ప్రొద్దుటూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నందు ఉన్న ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉప విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న మీనాక్షి మేడం గారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విధులలో నిర్లక్ష్యం వహించినందుకు ఉపాధ్యాయులను చులకన స్వభావం తో చూస్తున్నందుకు ప్రైవేటు విద్యాసంస్థల పట్ల చిన్నచూపు చూసినందుకు తక్షణమే ఆమెను విధులలో నుండి తొలగించాలని సస్పెన్షన్ చేయాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు ఓబులేష్ కత్తి,గడ్డం నరసింహులు, ప్రతాప్ రెడ్డి, జగన్, జయరాజులు మాట్లాడుతూ ప్రొద్దుటూర్ పట్టణం పరిధిలోని డిప్యూటీ డిఈవో ఆఫీస్ ఆధీనంలో దాదాపు 16 మండలాలు విద్యాశాఖ అధికారుల పరిధిలో ఉన్నాయి ఆ మండలాల లోని ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ప్రతి రోజు ప్రతి పాఠశాలను విజిట్ చేసిన దాఖలాలు లేవు ప్రొద్దుటూరుకు వచ్చినప్పటి నుండి తమ కార్యాలయంలో డ్యూటీ అవర్స్ లో పాల్గొన్న దాఖలాలు లేవు ఏదైనా సమస్యను ఆమె ద ృష్టికి తీసుకురావాలని ఆఫీసుకు వస్తే ఆమె కడపలో ఉన్నానంటూ దాటవేయడం జరుగుతోంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రధాన ఉపాధ్యాయులు ఏదైనా సమస్య చెప్పుకోవడానికి లేదా జీతాల విషయానికి ఆఫీసుకు వస్తే వారి పని చేయకపోను దురాషేలాడము చులకన స్వభావంతో చూడడం కడప వాసులు దొంగలంటూ ప్రస్తావన చేయడం చాలా దుర్మార్గమైన చర్య ప్రైవేటు విద్యాసంస్థల వాళ ృ బడ్జెట్ స్కూల్ సంబంధించిన గుర్తింపు కోసం ఫైల్ పెడితే వాటిని ఆపి వారి ఫైల్ను విసిరివేయడం వారిని పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పడం జరుగుతుంది ఈమె ఏ పని చేయాలన్నా జీతాలకు సంబంధించిన అరియర్స్ కు సంబంధించిన ఫైల్స్ ను సీసీ శివతో కడపకు తెప్పించుకుని తమ ఇంటిలో నుండి సాయంత్రం పూట సంతకాలు పెట్టి పంపే




సంఘటనలు చాలా ఉన్నాయి ఆఫీసులో డ్యూటీ చేయవలసిన అధికారిని కడప ఇంట్లో ఉంటూ విధులు నిర్వహిస్తానని చెప్పడం చాలా విడ్డూరమైన చర్య వేంపల్లి లో ఒక ఉపాధ్యాయుడు లేడీ ఉపాధ్యాయులను కాలుతో తన్నిన సంఘటనలు ప్రొద్దుటూరు పట్టణంలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థి చేయి విరగొట్టిన సంఘటనలు కొండాపురం కస్తూర్బా పాఠశాలలో జరిగిన చాలా సంఘటనలు ఉన్నాయి వాటిపైన ఏమి చర్యలు తీసుకున్నదో బహిర్గతం చేయాలని ప్రైవేటు స్కూల్స్ యొక్క ఫైల్స్ ఎందుకు ఆపుతుందో వారి నుండి ఏమైనా మామూలు ఆశించి ఆపుతా ఉందా అని చెప్పేసి మేము ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ గారిని అడుగుతా ఉన్నాం కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పటికే అడ్మిషన్ల రూపంలో వేలాది రూపాయలు రాబడతావున్నారు ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటూ వాళ్ళ పబ్బం గడుపుతున్నా కూడా వారిపైన ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు కార్పొరేట్ విద్యాసంస్థలకు డిప్యూటీ %ఎవశీ% గారు కొమ్ము కాస్త ఉన్నారు తక్షణమే డిప్యూటీ డిఈఓ గారిని విధుల నుండి తొలగించి ప్రభుత్వానికి సరెండర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని ఈ సందర్భంగా కోరుతున్నాం దీనిపైన న్యాయ విచారణ చేసి ప్రొద్దుటూరు పరిధిలో జరుగుతున్న డిప్యూటీ డిఈఓ గారి విధుల నిర్లక్ష్యం చర్యలను అక్రమాలను ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలపై న్యాయ విచారణ చేసి తక్షణమే ఆమే ను విదుల నుండి తొలగించి నూతన డిప్యూటీడీఈఓ గారిని ఏర్పాటు చేయాలని ఈ విషయంపై కడప జిల్లా ఆర్జెడి గారి ద ృష్టికి విజయవాడ పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ద ృష్టి గారికి డైరెక్టర్ గారి ద ృష్టికి తీసుకెళ్తామని ఈమె చర్యల వల్ల పేద మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు బయన్న, దాసు, శ్రావణ్, రవి,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సైనిక సంక్షేమ శాఖకు విరాళం



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సైనిక సంక్షేమ శాఖకు విరాళం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. సుబ్రమణ్యం తెలిపారు.భారత సైనికుల సంక్షేమం మరియు వారి కుటుంబాలకు వివిధ సేవలు, సౌకర్యాలు, మరియు సహాయక కార్యక్రమాలను అందించడానికి విరాళాలు సేకరించినట్లు తెలిపారు. అంత మాత్రమే కాకుండా విరామ సైనిక ఉద్యోగులు, వారి విధవరండ్రాయిన భార్యలు మరియు వారిపై ఆధారపడుచున్నటువంటి వారి అభివ ృద్ధికై చేయూతనిస్తున్నట్లు తెలియజేశారు. సైనిక సంక్షేమం ద్వారా, సైనికులు మరియు వారి కుటుంబాలకు అనేక రకాల ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి కళాశాల యజమాన్యం మరియు విద్యార్థులు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వెలేేర్ కమిటీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి నాగరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే

**-సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతలి**

**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు:**పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్సర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెలేేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిరరేుంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వాహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.



# విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న పాఠశాలల యజమాన్యులపై ఉపాధ్యాయులపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైన విద్యాశాఖాధికారులు అని బీఎస్పీ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్ ఆవేదన వ్యక్తం చేశారు



**బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 4** బద్వేల్ పట్టణంలోని %ూాఎ=% పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య పై కేసు నమోదు చేయాలి విద్యార్థినిలపై రోజురోజుకు లైంగిక వేధింపులు ఎక్కువవుతున్న కడప జిల్లా విద్యాశాఖ అధికారులు కానీ మండల విద్యాశాఖ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు రెండు రోజుల క్రితం లిటిల్ ఫ్లవర్ స్కూల్లో జరిగిన ఘటన జరిగిన 48 గంటల్లోనే నేడు %ూాఎ=% స్కూల్లో ఘటన విద్యాశాఖ అధికారులు యాజమాన్యాలపై ఉపాధ్యాయులపై కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం రోజున బహుజన సమాజ్ పార్టీ ఆఫీసులో బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు క్రమశిక్షణ వారి ఎదుగుదలకు తోడ్పడాల్సిన ఉపాధ్యాయులు వారి జీవితాలను అగమ్యగోచరంగా మారుస్తున్నారు ఇటువంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్ లో రోజుకు ఎక్కడో ఒక చోట జరుగుతున్న విద్యాశాఖ అధికారులు కానీ ప్రభుత్వం కానీ పాఠశాలల యాజమాన్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడల్లా ఉలిక్కిపడి చేసిన వారిపై చర్యలు తీసుకోవడమే కాదు అసలు ఇలాంటి సంఘటనలు జరగకుండా చేయాలి ఆడపిల్లలు చదువుకోవాలి వారి చదువు సవ్యంగా కొనసాగాలి అంటే బడి వారికి రక్షణ కవచంగా మారాలి అని అన్నారు ముఖ్యంగా స్కూల్లో,కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి

విద్యాశాఖ అధికారులు మరియు పోలీస్ అధికారులు పిల్లలను ఎలా చూసుకోవాలి వారి ఎదుగుదలకు ఎలా తోడ్పడాలి అనే అంశాలపై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి ఇదే పాలసీని అన్ని విద్యాసంస్థలలోని వారికి వర్తించేలా చేయాలి అప్పుడే ఉపాధ్యాయులకు పిల్లలకు సంరక్షణపై పూర్తి అవగాహన వస్తుంది వారంలో రెండు రోజులు మండల విద్యాశాఖ అధికారులు లేక జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు పోలీస్ అధికారులు విద్యా సంస్థలను సందర్శించి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ%ూాఎ=% పాఠశాల, లిటిల్ ఫ్లవర్ స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలి లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారన్నారు

# విద్యార్థినీ లపై లైంగిన వేధింపులు చేసిన పెంచలయ్య పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి.

**బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 4** బద్వేలు పట్టణంలోని %ూాఎ=% పాఠశాల ఆరోతరగతి విద్యార్థినీల పై అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య పై కేసు నమోదు చేయాలని, అలాగే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని శుక్రవారం కడప నగరంలోని డిఇఓ ఆఫీసు నందు ఏవో మునీర్ ఖాన్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు రవి.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ** బద్వేలు లో వరుసగా విద్యార్థినులపై లైంగిక దాడులు జరుగుతున్న కనీసం యాజమాన్లు వారిపై చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం దారుణం. విద్యార్థులకు మంచి నైపుణ్యం, చదువు చెప్పాల్సినటువంటి వారే నేడు విద్యార్థినిలపై లైంగిక దాడులు చేయడం ఘోరమైన పరిస్థితి బద్వేలు లో కనపడతా ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగితే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి విద్యార్థులపై లైంగిక దాడి చేసిన పోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని. అలాగే %ూాఎ=% గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని. వారన్నారు



ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కడప నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండండి..

### సస్యరక్షణ చర్యలతో పంటను కాపాడుకోండి.. ఏఓ...

**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం అబ్దుల్లాపురం గుంతకందల గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. మండలంలో అకాల వర్షం 56.8 మిల్లీమీటర్లు నమోదు కాగా అబ్దుల్లాపురం గుంతకందాల తదితర గ్రామాల్లో వరి మొక్కజొన్న మిరప పంటలు 125 ఎకరాలు అకాల వర్షాలకు దెబ్బతిన్నట్లు ఏఓ తెలిపారు. భారీ వర్షాలతో పంట పొలాల్లోకి మురుగునీరు చేరినప్పుడు కాలువల ద్వారా తీసివేయాలి, వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత పై పాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా 20 కిలోల మురియేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. పడిపోయిన చేలల్లో వీలైనంత త్వరగా దుబ్బులను లేపి నిలబెట్టి కట్టలుగా కట్టి నష్ట నివారణ చర్యలు చేపట్టాలి. అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, పంట కోతలు అనంతరం ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో తరలించాలి. మామిడి చినీ ఇతర పండ్ల తోటలో కాప్రాక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి 3 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి అదేవిధంగా బ్యాక్టీరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సెప్టమైసిన్ సలేేట్ 0.5 గ్రాములు ఒక లీడర్ నీటి కలిపి పిచికారి చేయాలని రైతులను ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రామలక్ష్మి అఫ్సర్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాలు, పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి : సిపిఐ.

### బేతంచెర్లలో సీపీఐ జిల్లా స్థాయి సమావేశం.



**బేతంచెర్ల ఎప్రిల్ 4( పల్లె వెలుగు).** బేతంచెర్ల పట్టణంలో సీపీఐ నంద్యాల జిల్లా స్థాయిలో మండల, పట్టణ కార్యదర్శుల సమావేశం శనివారం నాడు జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సమావేశంలో వక్ేే బోర్డు, రాజ్యాంగ పరిరక్షణ, సూపర్ సిక్స్ పథకాలు, పేద ప్రజలకు ఇంటి స్థలాలు, నంద్యాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు, బీసీ,ఎస్సీ, ఎస్టి అర్హులైన లబ్ధిదారులకు కార్పొరేషన్ రుణాలు తదితర అంశాలపై చర్చించి,భవిష్యత్ కార్యచరణకు ఈ సమావేశం వేదిక కానుందని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె .రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు అన్ని మండల పట్టణ కార్యదర్శులు సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు తాలూకా తిరుమలేష్, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, నాయకులు శ్రీరాములు, నాగేశ్వరరావు, శ్రీను, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.




## నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు

**-నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి**



**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు):**నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లు నంద్యాల టౌన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మహనంది, బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం మరియు గడివేముల పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవలయును.సభలు, ఊరేగింపులు మరియు బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది మరియు ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది మరియు పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

### రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని ధ్వంసం చేస్తున్నారు: కేటీఆర్

కంచ గచ్చిబౌలిలోని చిట్టడవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత నిర్దయగా ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దీనివల్ల విలువైన వ ృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ అడవులను ధ్వంసం చేయడంతో ఓ జింక ప్రాణాలు కోల్పోయిందని, ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్

# వ్యర్థాలను మురుగు కాలువలు వెయ్యొద్దు



**మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం**
**ప్రజల ఆరోగ్యానికి,**
**పర్యావరణానికి హానికరం**
**నగరపాలక కమిషనర్**
**ఎస్.రవీంద్రబాబు**

కర్నూలు పల్లె వెలుగు.... నగర ప్రజలు తమ గృహాల్లో, వాణిజ్య సముదాయాల్లో వెలువడే వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు కోరారు. శుక్రవారం ఆయన మునగాలపాడు, గాంధీనగర్, బంగారుపేట, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మురుగు కాలువల్లో వ్యర్థాలు వేయడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని, అది మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్, మెడికల్, గాజు, మొబైల్ స్క్రీన్ గార్డులు వంటి వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయడం వల్ల అవి కింది భాగంలో పేరుకుపోయి, దోమలు, ఇతర క్రిములు పెరిగి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా మురుగు నీరు ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని, వర్షాలు పడినప్పుడు మురుగునీరు ఇళ్లలోకి చేరుతాయని, ఆ దుర్వాసనతో పరిసరాల ప్రజలు అనారోగ్యం పాలవుతారన్నారు. వైద్య సంబంధిత సిరంజీ, గాజు మందుల సీసాలు, గాజు ముక్కలు, ఇతర వైద్య పరికరాల వ్యర్థాలను తొలగించే క్రమంలో పారిశుద్ధ్య కార్మికుల చేతులకు అవి గుచ్చుకొని హెపటైటిస్-ఏ వ్యాధి సోకుతుందని, ప్లాస్టిక్,



మొబైల్ స్క్రీన్ గార్డ్, ఎలక్ట్రిక్ వంటి వ్యర్థాలు పర్యావరణానికి హానికరం అని, అవి జంతువుల ఆరోగ్యానికి సైతం ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. కావున నగర ప్రజలు విజ్ఞతతో నగపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో వెయ్యొద్దని కమిషనర్ కోరారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ ఖాసిం పారిశుద్ధ్య తనిఖీదారులు వలి, జిలానీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్' ఫేక్ కాల్స్ నమోద్దు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు. కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించాలని కొందరు అజ్ఞాత వ్యక్తులు వాణిజ్య దుకాణదారులకు కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి నుండి వాణిజ్య దుకాణదారులు జాగ్రత్తగా ఉండాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో వాణిజ్య దుకాణదారులు తమకు సుపరిచితుమైన శానిటేషన్ ఇంస్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీ, మేస్త్రిల ద్వారా మాత్రమే ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించి, రశీదు పొందాలని సూచించారు. ౦916304326727 ఈ నెంబర్ లేదా ఇతర ఏ నెంబర్‌తోనైనా అజ్ఞాత వ్యక్తులు కాల్ చేసి, తాము మున్సిపల్ అధికారులమని చెబితే దానిని నమ్మొద్దని, తొందరపడి ఫోన్‌పే, గూగుల్ పే వంటి లావాదేవీలు సైతం చేయొద్దని పేర్కొన్నారు. ఏదైన అటువంటి కాల్స్ వస్తే నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్ధారించుకోవాలని కమిషనర్ దుకాణదారులను కోరారు.

# పొగాకు గిట్టుబాటు ధరతో కొనాలి

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు ...,.పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండల కేంద్ర%శీ%లో పొగాకును గిట్టుబాటు ధరతో కొనాలి అని ఐటీసీ కంపెనీ యాజమాన్యం తో ఎమ్మెల్యే చరిత రెడ్డి అన్నారు. రైతులు కంపెనీ యాజమాన్యం పొగాకు కొనడం లేదని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకోని రాగ వెంటనే ఐటీసీ కంపెనీ దగ్గరకు వెళ్లి కంపెనీ వారితో మాట్లాడుతూ కచ్చితంగా రైతుల పండించిన పంటను కొనాలని రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోనే ప్రసక్తే లేదని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులపై వరుస లైంగిక వేధింపుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలి..

**అధికారుల లోపం వల్లనే ఇటువంటి సంఘటనలు...**
**లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఏ వి ఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి..**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 4 విద్యార్థులను లైంగిక వేధింపులకు గురిచేసిన వారిపై ఫోక్సో కేసు నమోదు చేయాలి... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ ఎస్ ఓ డిమాండ్... ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఒక సంఘటన మరువకముందే మరో సంఘటన జరగడం విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యమేనని వారు విమర్శించారు, మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లనే ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి జీఎస్టీ రూపంలో కాకుండా నామమాత్రపు ఫీజు రిసిప్ట్ ద్వారా లక్షల రూపాయలు ఫీజులు కట్టించుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, విద్యార్థులకు ఎటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా రకరకాల క్లాసులో పేరుతో గోడలకే పరిమితం చేసి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ విధ్యా వ్యాపారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఆయా సంబంధిత ఫ్యాకల్టీ విద్యార్థులను ఏదో ఒక సాకుతో దగ్గరకు చేర వేసుకొని వారిని మాటల రూపంతో ఇబ్బందులకు గురి చేస్తూ లైంగికంగా వేధిస్తున్నారని చాలా స్పష్టంగా అర్థమవుతున్నదని వారు తెలియజేశారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు స్పందించి మండల విద్యాశాఖ అధికారి ఎం ఈ ఓ గారిని సస్పెండ్ చేసి విద్యార్థులను వేధింపులకు గురిచేసిన వారిపై పోక్సో కేసు నమోదు చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం



# రైతు సమస్యలు పై ప్రభుత్వాలు చేస్తున్న మోసాలపై సదస్సు

**- రైతుకు పదివేల రూపాయలు పింఛన్ పథకాన్ని అమలు చేయాలి**
**-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలి**
**-రైతులు పండించిన పంటలకు మద్దతు**



కర్నూలు. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు: కర్నూలు నగరంలో అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ రైతు సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి పెద్దలు రఘువీరా రెడ్డిని నంద్యాల పార్లమెంటు డిసిసి అధ్యక్షులు ఎఐసిసి మెంబర్ జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో గుత్తి పెట్రోల్ బంక్ సర్కిల్ నందు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం కర్నూల్ కింగ్ మార్కెట్ దగ్గర లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపం జాతీయ రైతు సదస్సులో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సి డబ్ల్యూ సి మెంబర్ సి నీలకంఠాపురం రఘువీరా రెడ్డి లక్ష్మీ నరసింహ యాదవ్ రైతులను ఉద్యేశించి మట్లాడారు కర్నూలు జిల్లా లో వేదవతి ప్రాజెక్ట్ పూర్తి చేస్తే దాదాపుగ 85 వేల ఎకరాలకు నీరు అందుతుంది కాని పాలకుల నిర్లక్ష్యం వలన ప్రాంతాలు కరువుతో విలయతాండవం చేస్తూ రైతు వ్యవసాయాన్ని వదిలి వలస బాట పడుతున్నారు అలగే గుండ్రెవుల,ఆర్డియస్ లాంటి ప్రధానమైనవి పూర్తి చేస్తే రైతులు బాగుపడతారని లేదంటే వారి కి ఆత్మహత్యలే శరణ్యం అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటను అమ్ముకోలేక తేచ్చిన అప్పులు తిర్చలేక చనిపోయే పరిస్థితి నేలకోంది కావున రైతులకు పండించిన పంటలకు నష్టపరిహారం అందిస్తూ ప్రతి రైతుకు పింక్షన్ ఇచ్చి రైతులను గౌరవించాలని గతంలో కాంగ్రెస్ రైతులను గౌరవించి ఉపాధి హమి పథకాన్ని తెచ్చి కరవు వివరణకు చర్యలు తీసుకుంది భవిష్యత్తు లో కాంగ్రెస్ రైతుల పక్షన,రైతులకు రక్షణ గ ఉంటుందన్నరు.ఈ కార్యక్రమంలో మాజీ యంఎల్సి సూధకర్ బాబు ,కర్నూలు జిల్లా ఇంచార్జ్ రామకృష? సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జిలాని భాష , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జి చాకలి పుల్లయ్య మాజీ టౌన్ అధ్యక్షులు చింతలయ్య నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి తేనె నాగరాజు శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి ఇస్మాయిల్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ కార్మికుల కర్షకుల సంఘం జిల్లా అధ్యక్షులు పఠాన్ అభిబ్కాన్ కోడుమూరు నియోజకవర్గం ఇన్చార్జి అనంతరత్నము, డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిలేటి స్వామి నంద్యాల పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నిగొల్ల జనార్ధన్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి ఉస్మాన్ భాష మండల అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు స్వామి ,కర్నూలు,నంద్యాల జిల్లా నియోజకవర్గల ఇంచార్జ్ లు మరియు మైనార్టీ నాయకులు,ఎసి సెల్ నాయకులు ,ఐ ఎన్ టి యు సి, మహిళా అధ్యక్షురాలు ప్రమీల పార్టీ సీనియర్ నేతలు తదితరులు ఘనంగా శాలవులు కప్పి పుష్ప గుచ్చులు ఇచ్చి స్వాగతం పలికారు.

# విజిబుల్ పోలీసింగ్ పెంచడం...రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం.



**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**డ్రంకన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ పై జిల్లాలో**
**కొనసాగుతోన్న పోలీసుల చర్యలు**
**బహిరంగ ప్రదేశాలలో చట్టవ్యతిరేక**
**కార్యకలాపాలపై గట్టి నిఘా.**
**విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ?ంగా**
**వాహనాల తనిఖీలు.**

కర్నూలు పల్లె వెలుగు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్రం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తున్నారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

గత నెల (మార్చి) లో డ్రంకన్ డ్రైవ్ కేసులు 702 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,753 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతో%శీ%ది.గ్రామాలను సందర్శించి సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు లింకప్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్



అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ %ఎఎవతీఛతీఅఎవ.స్త్రశీఙ.అఅ% లో నమోదు చేయాలని తెలియజేస్తున్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

# లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా నిరసన తెలుపండి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 .పల్లె వెలుగు బిజెపి హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నది. లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందుత్వ శక్తులు తలపడుతున్నాయి. ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టింది. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదు. దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేన తో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాలకై బలపరచడంతో నిన్న ఈ బిల్లు ఆమోదం పొందింది. టిడిపి జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయని సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు తోట మద్దులు,శ్రీనివాసులు అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని,ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయని,లక్షల ఎకరాల వర్ోఆస్తులు కొల్లగొట్టబడతాయి. ఇతర మతాలవారు వక్ఫ్ బోర్డుల్లో సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నది. ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడింది. దీన్ని వ్యతిరేకించాలి. ప్రతిఘటించాలి. ఇది కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకిక శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని సిపిఎం కోరుచున్నది.వారు మాట్లాడుతూ సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని,ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయని లక్షల ఎకరాల వర్ోఆస్తులు కొల్లగొట్టబడతాయి. ఇతర మతాలవారు వక్ఫ్ బోర్డుల్లో సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నది. ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడింది. దీన్ని వ్యతిరేకించాలి. ప్రతిఘటించాలి. ఇది కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని కోరారు.

# చాగలమర్రిలో మినీ పరిశ్రమను ప్రారంభించిన టీడీపీ నాయకులు



పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో మనంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో మల్లేవేముల రస్తాలో ఉన్న %ఖ+చీ% ఫంక్షన్ హాల్ వద్దనున్న నూతనంగా యం.యం.డి రఫీ మినీ పరిశ్రమను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా, 4వ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు , కొలిమి హుస్సేన్ వల్లి , అలంస గారి హనీఫ్ , అలంస గారి మౌలాలి , టీడీపీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.మల్లేవేముల రస్తాలో ఉన్న %ఖ+చీ% ఫంక్షన్ హాల్ వద్దనున్న నూతనంగా యం.యం.డి రఫీ మినీ పరిశ్రమను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా, 4వ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు , కొలిమి హుస్సేన్ వల్లి , అలంస గారి హనీఫ్ , అలంస గారి మౌలాలి , పేరెంట్స్ కమిటీ చైర్మన్ జల్సా గౌస్ మొహిద్దిన్ , టీడీపీ ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్ , టీడీపీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక: నివ్వెరపోయిన న్యాయం

మన్ను తిన్నానని మా గురుదేవుడు
గోడ కుర్చీ వేయించాడు ఒకనాడు,
శిష్యుల తప్పులను సహించని గురువు
నేడు మౌనం ఎందుకు దాల్చెనో?
కొడుకు రాజకీయ రంగస్థలమై ఎదిగి
నేడు భూములను కబ్జా చేస్తుంటే,
మౌనం దరిచిన తండ్రిని చూస్తే న్యాయం ఎటు పోయెనో
తెలియదాయే! అధికార దాహంతో ఆరాటపడుతూ
అన్యాయాలను ఆసరా చేస్తుంటే,
సామాన్యుడి గోడు గుండెకు చేరదు
న్యాయం ఎక్కడికి పోయెనో తెలియదాయే!
ధన బలం ముందు నీతి ఓడిపోతుంటే
అవినీతి ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతుంటే,
న్యాయమూర్తులు మౌన రాగమై ఉంటే
న్యాయం ఎటు పోయెనో తెలియదాయే!**రాము కోలా**
**దెందుకూరు, ఖమ్మం 984900120**



# అకాల వర్షం వల్ల పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించండి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు ):గురువారం సాయంత్రం,రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల పూర్తిగా పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు, సిపిఎం జిల్లా నాయకులు బాల వెంకట్ , రైతుసంఘం నాయకులు రామక ృష?, ప్రభుదాస్ లు ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు వారు నంద్యాల మండలంలో బిల్లాలాపురంగ్రామంలో వరి పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. సుమారు 100 ఎకరాలలో పాలు పోసుకునే దశలో పూర్తిగా కిందికి పడిపోయి, ఏమాత్రం పెట్టుబడి కూడా రైతులకు అందకుండా పోయే విధంగా పంటనష్టం జరిగిందన్నారు. అత్యధికంగా పేద రైతులు, కౌలు రైతులు తీవ్రంగా పంట నష్టపోయిన పోయారు. నష్టపోయిన రైతులు తమ గోడును రైతుసంఘం నాయకులకు విన్నవించారు. ఈ సందఠరేగా రైతు సంఘం నాయకులునంద్యాల మండలఅగ్రికల్చర్ ఆఫీసర్ గారితో ఫోన్లో మాట్లాడి వెంటనే నష్టపోయిన పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని, వెంటనే నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల మండలం తో పాటు బండి ఆత్మకూరు ,మహానంది మండలాల్లో వరి పంట చేతికి వచ్చిన దశలో పూర్తిగా నేలపాలై , తీవ్రమైన నష్టం వాటిలిందని, పెట్టుబడుల కోసం ఎకరాకు 40 వేల రూపాయల వరకు షుగర్ లెస్ ఓరి పంటకు పెట్టుబడిగా పెట్టారని, వీటికి తోడు ఎకరాకు 14 బస్తాలు కౌలు ఒప్పుకున్నారని, కనీస పెట్టుబడులు కూడా రాకుండా పూర్తిగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే అండగా నిలబడి, వారికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే మహానంది మండలంలో అరటి తోటలు పూర్తిగా గాలికి పడిపోవడం వల్ల తీవ్రమైన నష్టమే జరిగిందన్నారు. కావున జిల్లాలోని వ్యవసాయ అధికారులు మరియు ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వర్షాల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి, నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, వారికి నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో ఐదు సంఘం నాయకులు తో పాటు వరి పంట దెబ్బతిన్న బిల్లాలాపురం గ్రామ రైతులు దిబ్బన్న ,పెద్ద నాగరాజు, ఎన్ రామక ృష?డు, చిన్న మదర్సా, జంగిటి క ృష?య్య, విజయరాజు, మద్దిలేటి తదితర రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు

# సామాజిక సేవా తత్పరుడికి డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా బాల అకాడమీ రవీంద్ర పాఠశాల డైరెక్టర్ ఎంజీవి రవీంద్రనాథ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. దక్షిణ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ( ఎస్ పి ఎల్ టి ఓ) సాహిత్యం, విద్య, సామాజిక సేవా రంగాల్లో క ృషి చేసిన ప్రముఖులను ఈ అవార్డుకు ఎంపిక చేశారు ఈ అవార్డును గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏప్రిల్ 13 వ తేదీన ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రధానం చేస్తారు.సాహిత్యం ,విద్య ,సామాజిక సేవా రంగాలలో విశేషమైన క ృషి చేయడమే కాకుండా దీనులకు, అనాధలకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వారికి అవసరమైన ఉపాధి అవసరాలను కల్పిస్తూ వారికి ఆపన్న హస్తం అందించిన సహ ృదయుడు, సేవా తత్పరుడు.ఇంటర్నేషనల్ లయన్స్ సేవా సంస్థలో వివిధ హోదాలలో కొనసాగుతూ విద్యారంగానికి సమాజానికి ఉపయోగపడే చైతన్య కార్యక్రమాలను, అవగాహన సదస్సులను నిర్వహిస్తూ సమాజాభివ ృద్ధికి నిరంతరం శ్రమించే సామాజికవేత్త, సౌశీల్యుడు అయినా శ్రీ ఎం.జి.వి. రవీంద్రనాథ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు గ్రహీతగా ఎంపికైన శుభ సందఠరేగా సుందరం (ఏపీపీఎస్ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ పాలకమండలి చైర్మన్, సుబ్రహ్మణ్య రాజు స్టేట్ ప్రెసిడెంట్ (ఏపీపీఎస్ ఏ) దండే దస్తగిరి ప్రాంతీయ అధ్యక్షులు (ఏపీపీఎస్ఎ), కో ఆప్షన్ కౌన్సిలర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం మరియు ఏపీపీఎస్ఎ టౌన్ అసోసియేషన్ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధువులు, రవీంద్ర పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## కుక్కలు బాబోయ్ వీధి కుక్కలు..



ఎక్కడ చూడు రణరంగమే
కుక్కల గోలతో సతమతం
వీధిలో కాలు పెడితే భయం భయం
ఎక్కడ పిక్క పీకుతోందో అన్న అనుమానం..
బౌ బౌ శబ్దమే నేడు మనకు శాపం
కర? కఠోర అరుపులే మ ృత్యు కేళిలా
కుక్కల గుంపు కంటపడితే గుండె దడ
రక్షించుకునేందుకు ఎన్ని నామస్మరణతో...
గ్రామ సింహాల హడావిడి అంతటా
వీధిలో జనాలకు భయంకర స్వప్నంలా
ఒకటే అరుపు చెవుల్లో హోరెత్తే
యుద్ధరంగంలో గెలిచిన వీరుల్లా కుక్కల అరుపులు.
కుక్కల ఐకమత్యం వీధి అంతా కనిపించే
నడిచే వాడికి నరకంలా తోచే
ప్రాణభయంతో పరుగులే పెట్టే
తన్ను తాను రక్షించుకునే ప్రయత్నం చేస్తూనే...
కుక్కల మీటింగులో జనాలు పరేషాన్
కాళ్ల బలాన్ని రెండింతలు చేస్తూ
బ్రతుకు జీవుడా అనుకుంటూ పరుగులు
బజార్లంతా అరుపుల గోలల ద ృశ్యం...
నర మాంసం రుచి మరిగిన శునకాలు
ఒక్కడు దొరికితే తాటతీస్తాయి
విందు భోజనాన్ని ఆహ్వానం పలుకుతూ
నలుగురిని పోగుచేసుకొని మాంసపు విందులు...
నడిరోడ్డుపై పిల్లల్ని పంపాలంటే భయం
ఏ దిక్కు నుంచి వస్తుందో అపాయం
ఒంటరి బాలుడికి వంటి నిండా కాట్లు
అదమరిస్తే పిల్లాడి ప్రాణాలకే తూట్లు..
వీధి కుక్కల విశ్వాసం అనంతం
నడిరోడ్డుపై దౌర్జన్యాలు చేస్తున్నాయి
నోటితో బెదిరిస్తూ వెంటపడుతూ
మనిషి ప్రాణాలను గుప్పెట్లో పెడుతున్నాయి..
తస్మాత్ జాగ్రత్త మిత్రులారా
జాగ్రత్తగా ఉండండి ఎల్లవేళలా
పిల్లలను ఒంటరిగా పంపకండి
ఊర్లన్నీ గ్రామ సింహాల ఏలుబడిలో ఉన్నాయి..

**కొప్పుల ప్రసాద్**
**నంద్యాల**

# ఆపద సమయాలలో మహిళలకు ఉపయోగపడే శక్తి యాప్ పట్ల విస్తృతంగా అవగాహన చేయండి.

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు పల్లె వెలుగు ......మహిళలు/అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిన శక్తి యాప్ పట్ల జిల్లాలో విస్త ృతంగా అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లాలోని పోలీసు అధికారులు, శక్తి టీమ్స్ కు ఆదేశాలు జారీ చేశారు.ప్రతీ మహిళ తమ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందేలా చైతన్యం చేయాలన్నారు.శక్తి యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో గ ృహిణిలు, ఉద్యోగినులు, విద్యార్థినిలు, ఇలా వివిధ వర్గాల మహిళలు/అమ్మాయిలు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లాలో 5 శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేశారు. కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో మహిళలు , చిన్నారుల పై జరుగుతున్న నేరాలను నియంత్రించడం కోసం విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ రోజు ఆయా పాఠశాలలు , కళాశాలలు , షాపింగ్ మాల్స్ , సమావేశాలు, వీడియోలతో విద్యార్థులకు అవగాహన చేశారు. మహిళలకు శక్తి టీమ్ %బూూ% యాప్ ఉపయోగాలు , గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, ఫోక్సో ,సామాజిక మాధ్యమాల వినియోగం, అత్యవసర సేవలు – హెల్ప్ లైన్ నెంబర్లు మరియు ఇతర మహిళా సంబంధిత నేరాలపై విద్యార్థినలకు, మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. డయల్ 112 / 1098/ 181, సైబర్ మోసాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు.

## చీమ ఒక వ్యక్తిత్వ వికాస గ్రంథంతో సమానం



వాటి నుంచి మనిషి ఈ లక్షణాలన్నీ నేర్చుకోవాలి

"చీమలు చాలా చిన్నగా ఉంటాయి. వాటిని చూసి మనం నేర్చుకునేదేంటి?"

అని ఎంతోమంది అనుకుంటారు. నిజానికి చీమను మించిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు మరొకరు లేరు. మనిషి జీవితంలో ఎదురయ్యే ప్రతి ప్రశ్నకు చీమ నుంచి మనం పరిష్కారాన్ని నేర్చుకోవచ్చు. టీం వర్కులో గానీ, ఒంటరిగా గానీ, నాయకుడిగా గానీ ఎలా జీవించాలో చీమలు తమ నడవడికతోనే నేర్పిస్తాయి.

**ఒకే లక్ష్యంతో ముందుకు** చీమలన్నీ కలిసి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసమే ప్రయాణం సాగిస్తాయి. వాటి లక్ష్యం ఆహారాన్ని సేకరించడం. అవి తమకోసం తాము సేకరించుకోవు. మొత్తం తమ బ ృందం కోసం సేకరిస్తాయి. ఆ ప్రయాణంలో ఒక్క చీమ కూడా సమయాన్ని వ ృధా చేయదు. ఒకదాని వెంట ఒకటి ఆగకుండా ప్రయాణిస్తూనే ఉంటాయి.

చలికాలంలో పుట్టలో నుంచి బయటికి వచ్చి ఆహారాన్ని వెతకలేవు. కాబట్టి వేసవికాలంలోనే చలికాలానికి కావలసిన ఆహారాన్ని కూడా సేకరించి పెట్టుకుంటాయి. అవన్నీ కూడా ఎవరి ఆహారాలు వారే దాచుకోకుండా ఆహారాన్ని అంతా ఒకేచోట దాచిపెడతాయి. అలాగే బ ృందంగానే కలిసి తింటాయి.

**ఒకే మాట – ఒకే బాట** చీమల నుంచి మనం నాయకత్వ లక్షణాలను కూడా నేర్చుక

# నిలిచిపోయిన విద్యార్థి ఆర్టీసీ బస్సు






కొత్తపల్లి -పల్లె వెలుగు వెలుతూ వెలుతూనే ఇంజన్లో సమస్య రావడంతో విద్యార్థిబస్సు నిలిచి పోయిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆత్మకూరు నుంచి కొత్తపల్లి మీదుగా ఏపీ 07జెడ్ 0409 నెంబర్ల విద్యార్థి బస్సు జడ్డువారిపల్లె గ్రామానికి విద్యార్థులను చేరవేసేందుకు వెలుతుంది. అయితే మండలంలోని ఎదురుపాడు గ్రామంలోని బస్టాండ్ సెంటర్కి చేరుకొనే సరికి ఇంజన్లోని గేర్రాడ్డు ఆయిల్ సీల్ దెబ్బతిన అయిల్ పూర్తిగా కింద పోయింది. దీంతో బస్సు రోడ్డు మధ్యలోనే ఆగి పోయింది. కాగా బస్సులో ఉన్న 20 మంది విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. కాకపోతే ఇదివరకు ఒక సారి ఇలానే బస్సు గ్రామంలో రిపేరు వచ్చి నిలిచిపోయిందని గ్రామస్థులు తెలిపారు. కాలం చెల్లిన బస్సులను గ్రామాలకు వేయడంవల్ల ఈ సమస్య వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇలాంటి కాలం చెల్లిన బస్సులలో పిల్లలు ప్రయాణించే టప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఏవరు బాధ్యత వహిస్తారని, కాలం చెల్లిన బస్సులు కాకుండా కండిషన్లో ఉన్న బస్సులను వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ల అందజేత



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో సిబ్బంది సంక్షేమం కోసం వేసవి కాలంలో ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ పాయింట్స్ లలో మండుచున్న ఎండల్లో వేసవి తాపానికి తట్టుకొని సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి మరియు ఎండ వేడిమి వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు,వడదెబ్బ తగలకుండా ఉండేందుకు నంద్యాల కాత్యాయని మెడికల్ స్టోర్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ సౌజన్యంతో సిబ్బందికి నాణ్యమైన మిల్టన్ సెల్లో వాటర్ బాటిల్,కళ్ళజోడు, క్యాప్, సన్ స్క్రీన్ క్రీమ్, ఎలక్ట్రోల్ ప్యాకెట్స్ ను వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ ను నేడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ కిట్లను అందజేసిన కాత్యాయని మెడికల్ స్టోర్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ కి నంద్యాల పోలీస్ శాఖ తరపున ఎస్పీ ధన్యవాదములు తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ , సెవెన్ హిల్స్ హాస్పిటల్ డైరెక్టర్ సుధా మోహన్ రెడ్డి , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా , సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మంచినీటి సరఫరా

**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి**



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 4 : కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ కొత్తూరు రామాపురం గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మంచినీటి సరఫరా చేశారు. ప్రజలు హర్షం వ్యక్తం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు క ృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ అధ్యక్షులు మునిరత్నం, భూత్ ఇంచార్జి బీరప్ప, బి ఎల్ ఏ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన





## - కృష్ణమూర్తిని అభినందించిన వ్యవసాయ అధికారులు

చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 4 : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శీగలపల్లి గ్రామంలో జి క ృష?మూర్తి అనే రైతు ప్రక ృతి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా ప్రక ృతి వ్యవసాయ రీసెర్చ్ టీం సభ్యులు, స్టేట్ డిమాటిక్ పాయింట్ పర్సన్ పుష్ప, ఫార్మర్ సైంటిస్టులు శుక్రవారం సందర్శించారు. వారు విద్యార్థులకు ప్రక ృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. అలాగే ఏటీఎం మోడల్, ఏ గ్రేట్ మోడల్, కషాయాలు, ద్రావణాలు, దేశ వాలి రకాల విత్తనాలు, బయోడైవర్సిటీ పంటల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రక ృతి వ్యవసాయం చేసే జి క ృష?మూర్తి ని వ్యవసాయ అధికారులు అభినందించారు.

## అరుణాచలం తిరు వానా మాలై గిరి ప్రదక్షణ స్వామివారిని దర్శనం



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 4 నందవరం మండలంలో నది కైరవాడి గ్రామ మాజీ సర్పంచ్ వీరారెడ్డి కుటుంబ సభ్యులతో అరుణాచలం ప్రధక్షిణ స్వామి వారిని దర్శించుకున్నారు ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని భార్య కూతుర్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని దీవెనలు అందుకున్నామని వారు అన్నారు

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన




రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పంపకం కొనసాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, ఈరోజు మరో 38 కమిటీలకు ప్రభుత్వం నియామకాలు చేసింది. ఇందులో 31 టీడీపీకి, 6 జనసేనకు, ఒకటి బీజేపీకి దక్కింది. త్వరలోనే మిగతా కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఆపన్న హస్తం



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ఏప్రిల్ 4 : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినారు. ఆ విద్యార్థులకు వైద్య సహాయం కోసం శుక్రవారం బీసీఎన్ విద్యాసంస్థల యాజమాన్యం విరాళం సేకరించింది. లోకేష్ అనే విద్యార్థికి రూ. 1,00,150, చందు అనే విద్యార్థికి రూ. 70,105 బీసెంట్ విద్యాసంస్థల చైర్మన్ బి సి. నాగరాజు, వైస్ చైర్మన్ సునీల్ రాజ్ లు చెక్కును శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు

# శ్రీ సీతా రాముల కళ్యాణము చూతము రారండీ.

## శ్రీ గాడుబావి ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ.

బేతంచెర్ల మార్చి 4( పల్లె వెలుగు ). బేతంచెర్ల పట్టణము కొలుముల పల్లె రస్తా నందున్న శ్రీ గాడుబావి ఆంజనేయ స్వామి దేవాలయం నందు విశ్వావసు నామ సంవత్సరం శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకొని 5 వతేది శనివారం ఉదయం 11-45 ని. లకు గణపతి పూజ స్వస్తి పుణ్యహ వచనము ఎలీలీత్విక్ కరణము, ప్రధాన నవ గ్రహ కళశా రాధన 12-45 ని. లకు మహా మంగళ హారతి చైత్ర శుద్ధ నవమి రామ నవమి ఆదివారం ఉదయం 8 గంటలకు స్నపన తిరుమంజనం ఉదయం 10 గంటలకు తిరు కళ్యాణ మహోత్సవం అభిజిత్ లగ్నం 12 -45 ని. లకు మాంగళ్యధారణ మహా మంగళ హారతి రాత్రి 8 గంట లకు పవలింపు సేవ కళ్యాణ అనంతరం అన్నదాన కార్య క్రమం సాయంత్రం 6 -30 గంటలనుండి డ్యాన్స్ మాస్టార్ డీజే మధు స్టూడియో వారిచే పిల్లల సాంస్కృతిక కార్యక్రమం 7 వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీ రామ పట్టాభిషేఖం, విశేషముగా వేద పండితులచే పాంచ రాత్ర జగ మొక్తంగా జరుపుటకు ధైవ ప్రేరణ జరిగింది. పైన తెలి పిన 3 రోజులు భక్తాదులందరూ భక్తి శ్రద్దలతో పాల్గొని స్వా మి వార్ల కృపకు పాత్రులు ఆగుదురని శ్రీ గాడు బావి ఆంజ నేయ స్వామి దేవాలయ కమిటి మరియు శ్రీ బసవేశ్వర ఆం జనేయ స్వామి భజన మండలి వారు శ్రీ సీతారాముల వారి పెండ్లికి రండి రారండీ అని భక్తులకు ప్రజలకు తెలిపారు.



# విద్యార్థులకు పర్యావరణం పై శాస్త్రీయ అవగాహన అవసరం



బనగానపల్లె ఏప్రిల్ 4 పల్లె వెలుగు విద్యార్థి దశలో పర్యావరణం, ప్రకృతి పై విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని రాయలసీమ జోన్ పర్యావరణవేత్త కుమార్ బాబు తెలిపారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ అవేర్నెస్ ( ఏ పీ ఎన్ జి ఎస్ ) ఆధ్వర్యంలో యాగంటిలో విద్యార్థులచే ప్రకృతి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన 40 మంది ఎకో క్లబ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు యాగంటి గుహల పరిసరాలలోని ప్రకృతి వైవిధ్యాన్ని పరిశీలించి, గుహలలో నివసించే జీవుల గురించి, వాటి జీవన వైవిధ్యం గురించి నేరుగా అధ్యయనం చేశారు. ఈ శిబిరంలో విద్యార్థులకు గుహల భౌగోళిక నిర్మాణం, శిలల నిర్మాణ విశేషాలు, అక్కడి ఆవాస వ్యవస్థల ప్రభావం వంటి అంశాలపై సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతీయ పర్యావరణ సమన్వయకర్త కుమార్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటినుంచి పర్యావరణ పట్ల ప్రేమ, బాధ్యతా భావం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రకృతి శిబిరాన్ని నిర్వహించాం అని తెలిపారు. . ఈ ప్రకృతి శిబిరంలో ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేంద్ర రెడ్డి, నూర్ అహ్మద్ తదితరులు విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.



# వచ్చే నెల మే 4న నీట్ ఎగ్జామ్స్ ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 4, పల్లె వెలుగు

జిల్లాలో మే 4న నిర్వహించే నీట్ ఎగ్జామ్స్ సంబంధించిన ఏర్పాట్లను అత్యంత పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ చదలవాడ నాగరాణి నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, పరీక్షలు నిర్వహణ డిస్టిక్ నోడల్ అధికారి, ఎన్ఐటి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 2,100 మంది అభ్యర్థులు నీట్ పరీక్షలు రాయుటకు తాడేపల్లిగూడెంలోని ఎన్ఐటి, శశి కాలేజీ లలో రెండు సెంటర్లను కేటాయించడం జరిగిందని మే 4వ తేదీన పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష ఆఫ్ లైన్ లో జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు ఇప్పటినుండే సంబంధిత సెంటర్లను పూర్తిస్థాయిలో పరీక్షించి అన్ని ఏర్పాట్లను పగటిబందీగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిఇఓ ఇ. నారాయణ, పరీక్షలు నిర్వహణ డిస్టిక్ నోడల్ అధికారి ఎన్.జయరాం, ఎన్ఐటి. సూపరింటెండెంట్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ ఎన్.సునీల్ కుమార్, తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్ పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించారు

## సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ నీ శాలవతో సన్మానించిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 4 ఎమ్మిగనూరు ప్రభుత్వ అతిథి గృహం నందు ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ని శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి . అనంతరం ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలంలో ఉన్న తాగునీరు, రెవెన్యూ, సంబంధించిన అంశాలపై అధికారులతో కలిసి సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ , డిఎల్పిఓ నూర్జహాన్ తాసిల్దార్లు శేష ఫణి శ్రీనివాసులు కుమార స్వామి , మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి , ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపి- డీకే.అరుణ, ఆమె కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం టేకూరి.నాగేశ్వరావు




పాములపాడు మార్చి 4పల్లె వెలుగు - తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపి- డీకే.అరుణ మరియు ఆమె కుటుంబ సభ్యులకు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ు% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందరరేగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు %ు% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మాట్లాడుతూ సింగపూర్ పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపీ- డీకే.అరుణ, ఆమె కుటుంబ సభ్యులకు పూల బొకే చేతికిచ్చి,ఘన స్వాగతం పలకడం జరిగిందన్నారు. మన భారతదేశం నుండి ఎవరు వీఐపీలు సింగపూర్ కు వచ్చినా కూడా రాజకీయాలకతీతంగా, కుల మతాలకతీతంగా మా తెలుగు సమాజం తరుపున ఆహ్వానం పలికి, అతిథులుగా, ఆత్మీయులుగా చూసుకుంటామన్నారు. ఈ విధంగా గత 30 సంవత్సరాలుగా మంచి సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, మన భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్నందుకు గొప్ప, గొప్ప జాతీయ,అంతర్జాతీయ అవార్డులు, డాక్టరేట్లు ఇచ్చి నాకు గౌరవించడం చాలా సంతోషించదగిన విషయమన్నారు. మా సింగపూర్ తెలుగు సమాజం చేస్తున్న సేవలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, మేధావులు, ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# మాజీ పీసీసీ అధ్యక్షులు రఘు వీరారెడ్డి కి స్వాగతం పలికిన డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ



పల్లె వెలుగు ఏప్రిల్ 04 డోన్ మాజీ మంత్రి %ు%మాజీ పీసీసీ అధ్యక్షులు రఘు వీరారెడ్డి సార్ గారు కర్నూల్ లో జరిగే జాతీయ రైతు సదస్సు కు వెళ్తూ మార్గమధ్యలో డోన్ పట్టణములో హ్యాంగ్ ఔట్ హోటల్ దగ్గర డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ డోన్ అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్ ల ఆధ్వర్యంలో స్వాగతం పలికడం జరిగింది. స్వాగతం పలికిన వారిలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పి జీవన్ బాబు,డోన్ మండల అధ్యక్షులు పి హుస్సేన్, బేతంచెర్ల మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు, ప్యాపిలి మండల అధ్యక్షులు శనగల మహేంద్ర నాయుడు,డోన్ పట్టణ అధ్యక్షులు శేఖర్,డిసిసి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, డిసిసి కార్యదర్శి శివరాముడు,నాగరాజ్, మధుసూదన్ రెడ్డి, సి.మధు, జి. నాగన్న, గిడ్డయ్య,కుమార్,ఏ.రమేష్, మద్దిలేటీ,ఓబులేష్,మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 10వ తరగతి పత్రాల మూల్యాంకనం అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

వీరవాసరం: చీఫ్ బ్యూరోఏప్రిల్ 4,పల్లె వెలుగు పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. వీరవాసరం ఎం.ఆర్.కె జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమైన పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా చుట్టుపక్కల జిల్లాల మినహా మిగతా జిల్లాల్లోని జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు జిల్లాకు పంపించడం జరిగినది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పదవ తరగతి జవాబు పత్రాలు మూల్యాంకనం పగడ్బందీగా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి మూల్యాంకనాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వివిధ జిల్లాలకు చెందిన 9 సబ్జెక్టులకు సంబంధించి 1,69,341 జవాబు పత్రాలు మన జిల్లాకు వచ్చాయన్నారు. 102 మంది చీఫ్ ఎగ్జామినర్స్, 612 మంది సహాయ ఎగ్జామినర్స్, 204 మంది స్పెషల్ అసిస్టెంట్లు మొత్తం 918 మంది జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. నారాయణ పర్యవేక్షణలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసేందుకు నియమించడం జరిగిందన్నారు. మూల్యాంకనం ప్రక్రియ సుమారు వారం రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా మూల్యాంకనం ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఈఓ ఇ.నారాయణ, తదితరులు ఉన్నారు.



# చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ లను ముస్లిం సమాజం ఎప్పటికి క్షమించదు



ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 4, పల్లె వెలుగు టిడిపి సెక్యులర్ పార్టీ అని నమ్మించి ఓట్లు వేయించుకొని బిజెపి ప్రవేశపెట్టిన ముస్లింల గౌరవాన్ని, ఆస్తులను దోచుకునే బిల్లు కు ఆమోదం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డి సి ఎం పవన్ కళ్యాణ్ లను ముస్లిం సమాజం ఎప్పటికి క్షమించదని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బరగొడ్ల హుసేన్ బాషా తెలిపారు. శుక్రవారం

సిపిఐ, సిపిఎం, రైతు సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కలిసి వక్ఫ్ బిల్లు పార్లమెంట్ ఆమోదానికి వ్యతిరేకంగా జాతీయ రైతు సదస్సు నిర్వహించ్చారు. ఈ సదస్సు లో కేరళ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి ప్రసాద్, సిడబ్ల్యూసి నెంబర్ రఘువీరా రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగటి లక్ష్మీనరసింహ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రామకృష?, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బరగొడ్ల హుసేన్ భాష, శంషల్ హక్, గౌస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందరరేగా బరగొడ్ల హుస్సేన్ భాషా మాట్లాడుతూ నిన్న వక్ఫ్ బిల్లు ఆమోదం పై తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో ఉన్న టిడిపి ముస్లిం ఎమ్మెల్యేలు, నాయకులు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్టీకి, పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. వందల సంవత్సరాలు గా కాపాడుకుంటూ వస్తున్న వక్ఫ్ బోర్డు ఆస్తుల కంటే మీ పదవులు ముఖ్యమా అని ప్రశ్నించారు. మహారాష్ట్రకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు జెడియు పార్టీ కి రాజీనామా చేసి నితీష్ కుమార్ కు బుద్ధి చెప్పే విధంగా వ్యవహరించారని, అదేవిధంగా టిడిపి కీ బుద్ది వచ్చేవిధంగా ముస్లిం ఎమ్మెల్యేలు వ్యవహరించాలని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో వ్యాధుల గుర్తింపుకు సర్వే

మహానంది, ఏప్రిల్ 04 పల్లె వెలుగు - గ్రామాల్లో ప్రజల వ్యాధులను ప్రాథమికంగా గుర్తించి తగు వైద్యం అందించేందుకు చేసే సర్వేని ఎన్సీడీసీడీ సర్వే అని,మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్. కాంతారావు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని అబ్బిపురం,పుట్టుపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో జరుగుతున్న క్యాన్సర్, ఎన్సిడిసిడి సర్వేను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగవాన్ దాస్, ఎంపీహెచ్వో హుస్సేన్ రెడ్డి,ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# టీజీపీఎస్సీ... గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

తెలంగాణలో గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ సర్కార్ జారీ చేసిన జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీఓ 55 కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ సర్కార్ జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# సీతారాముల కళ్యాణానికి మంత్రి బీసీ దంపతుల ఏర్పాట్లు



**భారీ సెట్టింగులతో కల్యాణ వేదిక**

**2 వేల మంది తిలకించేలా సభాస్థలి**

**5 వేల మందికి అన్నప్రసాద వితరణ**

**బనగానపల్లె, ఏప్రిల్ 4పల్లె వెలుగు** శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించేందుకు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు ముమ్మర ఏర్పాట్లు గావిస్తున్నారు. బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయమని బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు ఆదేశాలు ఇవ్వడంతో వారి పనివారు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో కంటే కనీవినీ ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు ఉండాలని బీసీ దంపతులు సంకల్పించారు. ఈ ఏడాది జనవరి 10న కొండపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భారీ వేంకటేశ్వర స్వామి నమూనా ఆలయాన్ని ఏర్పాటుచేసి అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించి పట్టణ ప్రజల ప్రశంసలు పొందారు మంత్రి బీసీ దంపతులు. ఇప్పుడు



శ్రీ సీతారాముల కల్యాణాన్ని తమ సొంత ఖర్చుతో భారీ నమూనాతో దశావతారాల కల్యాణ వేదిక, కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చే భక్తులకు కోసం 2 వేల మంది కూర్చుని తిలకించేలా జర్మన్ షెడ్ సభాస్థలి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.కల్యాణం అనంతరం సుమారు 5 వేల మందికి అన్న ప్రసాద వితరణ సైతం మంత్రి బీసీ దంపతులు సొంత ఖర్చుతో చేపట్టనున్నారు.

## నంద్యాల డివిజన్ పరిధిలో 242.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 4 పల్లె వెలుగు** నంద్యాల డివిజన్లోని 13 మండలాలలో 242.2 మీ.మీ వర్షపాతం నమోదు అయినట్లు ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గడివేములలో అత్యధికంగా 100.4 మీ.మీ వర్షపాతం నమోదు కాగా, దొర్నిపాడులో అత్యల్పంగా 0.2 మీ.మీ వర్షపాతం నమోదయిందన్నారు. ఆళ్లగడ్డలో 7.6, చాగలమర్రి లో 4.4, గోస్పాడు లో 17.2, కొలిమిగుండ్లలో 24.2, మహానందిలో 25.2, నంద్యాలలో 5.8, పాణ్యం లో 5.0, రుద్రవరంలో 1.0, సంజామలలో 30.8, సిరివెళ్లలో 12.2, ఉయ్యాలవాడలో 8.2 మి.మీ వర్షపాతం నమోదయింది.

## దోమలు అంటువ్యాధులు నివారణకు పాగింగ్



**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 4 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వీధులలో శుక్రవారం రాత్రి దోమల నివారణ చర్యలలో భాగంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్ ఆదేశాల మేరకు వర్షాలు పడడంతో పారిశుద్ధ్యం, అంటువ్యాధులు ప్రబలకుండా మురుగు కాలువలలో దోమల లార్వాలను నివారించడం కోసం పారిశుద్ధ్య కార్మికులచే ఫాగింగ్ నిర్వహించినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు.

## వాగులో నీళ్లు తాగేందుకు వెళ్లి బర్రె నక్కలు మృత్యువాత



**కొత్తపల్లి - పల్లె వెలుగు** వాగులో నీళ్లు తాగేందుకు వెళ్లి ఓ రైతుకు చెందిన బర్రె, పొలాల్లో తిరుగుతున్న రెండు నక్కలు మ ృత్యువాత పడిన ఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెలితే మండలంలోని బావాపురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి అనే రైతుకు చెందిన బర్రె గురువారం సాయంత్రం ఇంటినుంచి మేతమేసేందుకు పొలాల్లోకి వెల్లింది. రాత్రి అయిన ఇంకా రాలేదు. శుక్రవారం ఉదయాన్నే రైతు బర్రెకొసం గాలిస్తుండగా గ్రామ పొలిమేరలోని కురుకుంద చెరువు తెలుగు వాగులో బర్రె మ ృతిచెంది కనపడింది. దీంతోపాటుగా మరో రెండు నక్కలు కూడా అక్కడ మరణించినట్లు రైతు తెలుపుతున్నాడు. కాగా అక్కడ గురువారం సాయంత్రం మండలంలో ఈదురుగాలులతో కూడిన చిన్నపాటి వర్షం కురిసింది. ఈ ఈదురుగాలులకు పొలాల్లోని విద్యుత్ వైర్లు తెగి వాగులోని నీటి కుంటలో తెగిపడ్డాయి. దీంతో నీరు తాగేందుకు వెల్లిన బర్రె, నక్కలు విద్యుత్ షాక్ తో మ ృత్యువాత పడింటాయని రైతు వాపోతున్నాడు. బర్రె సుమారు రూ.50 వేలు విలువచేస్తుందని, విద్యుత్ అధికారులు, పశువైద్యాధికారులు పరిశీలించి న్యాయం చేయాలని రైతు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె ఏప్రిల్ 4 పల్లె వెలుగు** బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త మదన్ మోహన్ యాదవ్ గత నెల 31న గ్రామానికి చెందిన టిడిపి అనుచరుల దాడిలో తీవ్రంగా గాయపడడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించి జరిగిన సంఘటన వివరాలు స్వయంగా అడిగి తెలుసుకొని. బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యనకండ్ల గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కోడూరు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు ఆలయం ముస్తాబు



**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ఈనెల 6,7 వతేదిలలో శ్రీరామనవమి వేడుకలకు రామాలయం ముస్తాబు అయింది. ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్థుల సహయ సహాకారలతో ఆలయానికి రంగులు వేయడం, విద్యుత్ అలంకరణ, రథాన్ని సిద్ధం చేస్తున్నారు. 6 ఆదివారం రోజున వేధపండితులు, పురప్రముఖుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహొత్సవం నిర్వహిస్తారు. అదేవిధంగా 7 వ తేదిన ఉత్సవమూర్తుల విగ్రహాలకు గ్రామ పురవీధుల వెంట పల్లకి సేవ నిర్వహించిన అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.

## ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం.

### గుండుగొలను వద్ద నిలిచిన వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎన్.హెచ్.ఏ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులు.



**భీమడోలు, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 4: పల్లె వెలుగు** ప్రభుత్వ శాఖల నడుమ కొరవడిన సమన్వయలోపంతో భీమడోలు మండలం గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై అసంపూర్తిగా నిలిచిన వంతెన నిర్మాణ పనులు కొలిక్కి తీసుకువచ్చే దిశగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ద ృష్టి సారించారు. భీమడోలు మండలం గుండుగోలను వైపు వెళ్లే ప్రజలు వ్యతిరేక దిశలో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో గుండుగొలను వద్ద ఏలూరు కాలవపై వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం నిర్మాణ పనుల బాధ్యతలు స్వీకరించిన గుత్తేదారు వంతెన నిర్మాణం ప్రారంభించారు. అయితే ఏలూరు కాలవపై అనుమతి తీసుకోకుండా, తమ శాఖ మార్గదర్శకాల మేరకు వంతెన నిర్మాణం చేపట్టనందున తక్షణం పనులు నిలిపివేయాలని ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా స్లాబ్ దశ వరకు చేరిన వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. దీంతో ప్రజలు వ్యతిరేక దిశలోనే జాతీయ రహదారి మీదుగా గుండుగొలను వైపు రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక ప్రజలు, నాయకులు సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ద ృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఆయన ఇటీవల ఏలూరు శాంతినగర్ లోని తన కార్యాలయంలో ఎన్.హెచ్.ఏ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడం వల్ల అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో ఎన్.హెచ్.ఏ.ఐ టెక్నికల్ మేనేజర్ సాల్మన్ అన్సోవి, సైట్ ఇంజనీర్ సాయినాథ్, కన్స్ట్రక్టివ్ మేనేజర్ సోమేశ్, ఐడబ్ల్యూఏఐ విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ శర్మ, జూనియర్ ఇంజనీర్ ఆర్.లోకేష్, ఎంపీ మహేష్ కుమార్ ఓఎస్డి రాఘవులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి గుండుగొలను వెళ్లి ఏలూరు కాలువపై నిలిచిన వంతెన నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. వంతెన అసంపూర్తిగా ఉండటం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను స్థానికులు అధికారులకు వివరించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో ఇక్కడికి వచ్చిన తాము సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు బదులిచ్చారు. పార్లమెంట్ సమావేశాల ద ృష్ట్యా ఢిల్లీలో ఉన్న ఎంపీ మహేష్ కుమార్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ను స్వయంగా కలిసి వంతెన నిర్మాణానికి అనుమతి కోరుతానని ఫోన్లోనే అక్కడ ప్రజలకు ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. తాము చెప్పిందే తడవుగా సమస్య పరిష్కారానికి తన వంతు అవిశ్రాంత క ృషి చేస్తున్న ఎంపీ మహేష్ కుమార్ కు స్థానిక ప్రజలు, నాయకులు క ృతజ్ఞతలు తెలిపారు



## వృద్ధురాలికి సపర్యలు చేసి సొంత గూటికి చేర్చిన స్పూర్తి సేవా సమితి



**పల్లె వెలుగు ఏప్రిల్ 04** డోన్ పట్టణం గాంధీ నగర్ కి చెందిన వెంకట లచ్చుమ్మ అనే డెబ్బై ఏళ్ల వ ృద్ధురాలికి కొంత మతిస్థిమితం లేకపోవడంతో నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్ళిపోయి కొత్త బస్టాండ్ ఎదురుగా ఉండే మసీదు ప్రాంతంలో ఆహారం నీళ్లు లేక అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆ వ ృద్ధురాలికి స్థానికుల సమాచారం మేరకు సూర్తి సభ్యులు సపర్యలు చేసి వ ృద్ధురాలిని స్థానిక పద్మావతి వ ృద్ధాశ్రమంలో చేర్పించారు. అనంతరం ఆ వ ృద్ధురాలి ఫొటోలను వాట్సాప్ స్టేటస్ లో పెట్టగా ఆ వ ృద్ధురాలు మా తల్లి అని, ఆమెకు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో బయటకు వచ్చేసిందని జరిగిన పరిస్థితిని ఆ వ ృద్ధురాలి కుమారుడు రామాంజనేయులు తెలుపగా ఆశ్రమంలో ఉన్న వ ృద్ధురాలిని ఆమె కుమారుడుకి అప్పగించడం జరిగింది. వ ృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాలని అది మానవ ధర్మమని సూర్తి సభ్యులు అన్నారు. బయటకు వెళ్ళిపోయిన తన తల్లికి సపర్యలు చేసి ఆదుకొని ఇంటికి చేర్చిన సూర్తి టీమ్ కి, ఆశ్రయం ఇచ్చిన పద్మావతి వ ృద్ధాశ్రమం వారికి రామాంజినేయులు అతడి కుటుంబ సభ్యులు కన్నీటి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్తి మధు, శివయ్య, సురేష్, ఆటో మహేష్, వ ృద్ధాశ్రమం నిర్వాహకులు పద్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ కు లైసెన్స్ ఇప్పించండి



**పల్లె వెలుగు ఏప్రిల్ 04 డోన్ ,** గీత కులాల సంబంధించిన గౌడు వైన్ షాప్ డోన్ పట్టణం, తారకరామనగర్ నందు షాప్ పెట్టడం పై ఎక్సైజ్ అధికారులు పర్మనెంట్ లైసెన్స్ ఇవ్వడం లేదని, పర్మనెంట్ లైసెన్స్ ఇవ్వాలని కోరుతూ లైసెన్స్ ఓనర్ ప్యాపిలి మండలం మాజీ ఎం.పి.పి ఆర్.ఈ.రాఘవేంద్ర మరియు షాప్ ఓనర్ కె.యి.మహిపాల్ గౌడ్ గురువారం విజయవాడలోని జాతీయ తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ బి.టి.నాయుడు కి ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ వెలగపూడి నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఐ.ఏ.ఎస్ కి వినతిపత్రం ను అందజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గతంలో 10సంవత్సరాలుగా వైన్ షాప్ అదే షాప్ ఉండేదని, మేము ప్రస్తుతం అక్కడే వైన్ షాప్ పెడితే పర్మనెంట్ లైసెన్స్ ఇవ్వకుండా ఎక్సైజ్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పిడుగు పాటుకు బాలుడి మృతి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరామర్శ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 4** ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి గ్రామంలో దురద ృష్టకర సంఘటన చోటుచేసుకుంది. బోయ మారెన్న గారి కుమారుడు బోయ రవి (15 సంవత్సరాలు) పొలం పనిలో ఉండగా పిడుగు పడి మ ృతి చెందాడు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు బుట్టా రేణుక పర్సనల్ అసిస్టెంట్ సందీప్ కుమార్ , జిల్లా చేనేత అధ్యక్షుడు ఎం.కె. శివప్రసాద్ , మండల యువ నాయకులు బి.బసిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందనాతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ బోడ్డన్న, వెంకటేష్, వీరేష్, మరెన్న, నరసన్న, కేశన్న, శ్రీరాములు, కేశవ తదితరులు పాల్గొన్నారు.



## బీఎల్ఓ ల శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న ఆర్డీవో




**ఆళ్లగడ్డ ఏప్రిల్ 4 పల్లె వెలుగు** ఆళ్లగడ్డలోని వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించి బూత్ లెవెల్ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఫారం 6,7,8 గురించి బూత్ లెవెల్ అధికారులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలనుండిన ప్రతి యువతీ యువకులకు ఓటు హక్కును నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తాసిల్దారులు, జ్యోతి రత్నకుమారి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యత లోపించిన రోడ్డు

**పల్లె వెలుగు ఏప్రిల్ 04** డోన్ పట్టణం సాంజో స్కూల్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నాణ్యత లేకపోవడం వలన నిన్న కురిసిన వర్షానికి కుంగిపోవడం జరిగిందనీ

ఇలాగే జరిగితే రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతుందని దీనిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# అకాల వర్షం అన్నదాతకు తీరని నష్టం





## అకాల వర్షం,పెనుగాలులకు అరటి,వరి పంట నేలపాలు అప్పులు ఎలా కట్టాలో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

**మహానంది,ఏప్రిల్ 04 పల్లె వెలుగు** రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటను గాలివాన నేలకొడిగేలా చేసింది.పంట కోతలు మొదలుపెట్టి అమ్ముకుందామని ఆశించిన అన్నదాతకు కడగండ్లను మిగిల్చింది.లక్షల పెట్టుబడి, ఏడాది శ్రమ ఒక్క రాత్రిలో తుడిచిపెట్టుకుపోవడంతో వరి, అరటి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహానంది మండలంలోని మహానంది, అల్లినగరం, శ్రీనగరం బుక్కాపురం తిమ్మాపురం, బొల్లవరం పలు గ్రామాలలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వరి,అరటి పంటలు నేలవారిపోయాయి. లక్షల పెట్టుబడి పెట్టి ఏడాది కష్టకాలం ఒక్క రాత్రి తో తలకిందులు అవడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. కొందరు రైతులు వరి కోసి దాన్యం రాశులుగా పోసుకొని ఆరబెట్టుకుంటున్న సమయంలో అకాల వర్షానికి తడిసి ముద్దయిపోయి, ఆరుగాలం పండించిన పంట కళ్ళముందే తడిసి ముద్ద అవుతుంటే వరి రైతుల బాధ వర?నాతీతమైపోయింది.అదేవిధంగా బుక్కాపురం, తిమ్మాపురం, మహానంది గ్రామాలలో పలు రైతుల అరటి పంటలు నేలకు విరిగిపడ్డాయి. ఏడాది కాలం కష్టపడి అరటి గెల మరో నెలలో కోసి సొమ్ము చేసుకుందామనీలోపే వానగాలికు నేలకొరిగిపోయి .రైతును తలకిందులు చేసింది. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అని రైతు దినస్థితిలో ఉండిపోవడం జరిగింది. ఇలాంటి ప్రక ృతి వైపరీత్యాలు జరిగినప్పుడు సంబంధిత ఉద్యాన శాఖ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని, అసలు ఉద్యాన శాఖ అధికారులు మండలంలో ఉన్నారా? లేదా? అనే సందేహాలు వినిపిస్తున్నాయి.ఆరుగాలం శ్రమించి కష్టానికి నష్టానికి చెమటోడ్చి ,అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పండిన పంట చేతికి వచ్చే సమయానికి ప్రక ృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.కానీ పాలకులకు మాత్రం రైతుల కష్టనష్టాలు కనపడవా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.ప్రజాప్రతినిధులు వేదికలపై మాత్రమే రైతులకు అండగా ఉంటామని,ప్రభుత్వపరంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీలు గుప్పిస్తూనే ఉంటారు.మహానంది,బండి ఆత్మకూరు మండలాల్లో ఖరీఫ్ సీజన్లో వరి మరియు మొక్కజొన్న రైతులకు తుఫాను మరియు పెనుగాలుల వల్ల తీవ్రంగా నష్టపోయారు. కానీ నేటికీ కూడా రైతులకు ఆర్థిక సహాయం సహాయం అందలేదు.కారణం పెనుగాలులు విచాయి గాని అత్యధిక వర్షపాతం నమోదు కాలేదని ఈ కారణం చేతనే రైతులకు అందాల్సిన సహాయం అందలేదని తెలుస్తుంది. ప్రక ృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన ప్రజాప్రతినిధుల్లో కానీ,ఉన్నత స్థాయి అధికారుల్లో కానీ చలనం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఏది ఏమైనా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు స్పందించి బాధిత రైతులకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**మహానంది, ఏప్రిల్ 04 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల పల్లకీ ఉత్సవాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం భక్తుల శివనామస్మరణ నడుమ ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలి చదలవాడ నాగరాణి







**నరసాపురం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 4, పల్లె వెలుగు** జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డ్వామా అధికారులను ఆదేశించారు. శుక్రవారం నరసాపురం మండలం వేములదీవి ఈస్ట్ నందు ఉపాధి హామీ పనులను, లక్ష్మణేశ్వరం హౌసింగ్ కాలనీ ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ దాసిరాజు, తదితరులు ఉన్నారు. ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న సమయంలో ఉపాధి కూలీలను జిల్లా కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులకు ఇబ్బంది ఏమైనా ఉందా, అవసరమైన వారికి పనులు కల్పిస్తున్నారా, డబ్బులు సకాలంలో జమ అవుతున్నాయా, ఉపాధి హామీ పనులు లేనప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తారా అని ప్రశ్నించి సమాధానాలను తెలుసుకున్నారు. పనిలో నాణ్యత తప్పకుండా ఉండాలని తెలిపారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ కార్డు పొంది, కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. వేములదీవి ఈస్ట్ మురుగు బోదులు పూడికతీత పనులను ఉపాధి కూలీల ద్వారా 1500 మీటర్ల పరిధిలో చేపట్టడం జరిగిందని, ఈ పని నిమిత్తం అంచనా వ్యయం రూ.1.79 లక్షలుగా ఉందన్నారు. 80 మంది కూలీలు పనిచేస్తున్నారని 750 పనిదినాలను కల్పించడం జరిగిందన్నారు. ఫీడర్ చానల్స్, చెరువు పూడికలు, డిస్ట్రిబ్యూటరీ చానల్స్, తదితర పనులను ఉపాధి హామీ పనుల కింద అప్పగించాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లక్ష్మణేశ్వరం హౌసింగ్ లే అవుట్ ను పరిశీలించిన సందరరేలో వివిధ నిర్మాణ దశలలో ఉన్న ప్రతి ఇంటిని సందర్శించి లబ్ధిదారులు ఎక్కడ ఉంటున్నారు, ఎందుకు నిర్మాణాలు పూర్తి కాలేదు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎస్సీ, బీసీలకు అదనంగా 50 వేల రూపాయలను నిర్మాణాలకు అందజేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. లక్ష్మణేశ్వరంలో 93 ప్లాట్లను కేటాయించి, 85 గ ృహాలను మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 47 గ ృహాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మూడు గ ృహాలు రూఫ్ కాస్ట్ లెవెల్ లోను, నాలుగు రూఫ్ లెవెల్ లోను, 12 లింటెల్ లెవెల్ లోను, 15 బిఎల్ లెవెల్ లోను ఉన్నాయని తెలిపారు. ఈ సందరరేలో కాలనీలో ఇప్పటికే నివాసం ఉంటున్న కొందరు మహిళలు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ కాలనీకి రాకపోకలు సాగించే ఒక దారిని ఫెన్సింగ్ తో మూసివేయడం కారణంగా నడకదారికి ఇబ్బందిగా ఉందని జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందిస్తూ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవోను ఆదేశించారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, తదితర సమస్యలు ఉన్నాయని నివాసితులు కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఇంచార్జ్ తహాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, ఎంపీడీవో జీవీఎస్ క ృష?ంరాజు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, డ్వామా ఏపీవో శ్రీనివాస్, గ ృహ నిర్మాణ శాఖ ఈఈ ఎం.శ్రీనివాస్, డిఈ ఆర్.త్రిమూర్తులు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా సుంకులమ్మ, జమ్ములమ్మ విగ్రహాల ప్రతిష్ట.



**బేతంచెర్ల మార్చి 4( పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండలంలోగల మండ్ల వానిపల్లె గ్రామంలో గ్రామ ప్రజలు మరియు దాతల సహాయ సహకారంలతో నూతనంగా శ్రీ సుంకులాపరమేశ్వరీ దేవి, శ్రీ జమ్ము లాంబా దేవి విగ్రహాలను తీసుకువచ్చి గ్రామములో ఉత్సవ ఊరేగింపు నిర్వహించి, శుక్రవారం విగ్రహాలను ప్రతిష్టించడం జరిగింది.మండ్ల వానిపల్లె గ్రామస్థుల ఆహ్వానం మేరకు బేతంచెర్ల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డితోపాటు గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,బలపాల పల్లె వైసిపి నాయకులు చిన్న ఎద్దలన్న, దేవుడు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాటు సారా బెల్లం ఊట ధ్వంసం



**బనగానపల్లె మార్చి 4పల్లె వెలుగు** బనగానపల్లె ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వర్ధనా దేవి, ఎస్సై కమలాకర్ వారి సిబ్బంది మరియు నంద్యాల ఈ. స్. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టరు లక్ష్మణ దాస్, సిబ్బంది తో కలిసి అవుకు మండలము మరియు బనగానపల్లె మండలము లో శుక్రవారం విస్త ృత దాడులను నిర్వహించడం జరిగింది, సదరు దాడులలో అవుకు మండలము, కొండమానాయుని పల్లె కు చెందిన పెనుగొండ నరేంద్ర నుండి నాటు సారాయి బట్టి వద్ద సుమారు 60 లీటర్ల నాటు సారాయి నీ, 400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, ఒక మోటారు సైకిల్ ని సీజు చేసి రిమాండు తరలించారు అదే సమయంలో నాటుసారాయి తయారీకీ సహకరించిన కొండమానాయుని పల్లె కు చెందిన శ్రీరామ్ నాయక్ ని కూడా కేసు లో ముద్దయి గా చేర్చారు. బనగానపల్లె మండలము ఇళ్లూరు కొత్తపేట కు చెందిన దమల పుల్లయ్య నుండి 20 లీటర్ల నాటుసారాయి నీ స్వాదీనా పరుచుకొని రిమాండు కు తరలించారు. ఈ సందరరేగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వర్ధనా దేవి మాట్లాడుతూ నాటు సారాయి కలిగి ఉండిన, అమ్మిన, రవాణా చేసిన, చట్ట పరమైన చర్యలు తీసుకొన బడును మరియు నాటు సారాయి, అక్రమ మద్యం గురించి సమాచారము ను నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ సెల్ న.8008828467 లేదా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, బనగానపల్లె న. 9440902589 లకు తెలియ చేయ గలరని కోరారు. ఈ దాడులలో హెడ్ కాన్స్టేబుళ్ళు లక్ష్మినారాయణ, శ్రీనివాసులు కానిస్టేబుళ్లు ఓబులేసు, వెంకటరాముడు, పాముాలేటీ, ప్రసాదు పాల్గొన్నారు.

# సమాజాన్ని పురోగమింపచేసేది ధర్మమే





## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 .పల్లె వెలుగు** ):సమాజంలో ఐకమత్యంతోపాటు అనురాగాన్ని, ఆత్మీయతలను పాదుకొల్పేది ఆధ్యాత్మికత మాత్రమేనని, అటువంటి ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు.
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, అల్వాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాల ముగింపు సందరరేగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ధర్మ ప్రచారకులు దమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డిగారి వెంకట్రామిరెడ్డి, తిమ్మాపురం మురహర రెడ్డి, యు. సోమన్న, టైలర్ సోమన్న, కర్రెన్న, సి. నారాయణ, బోయ వెంకటేశ్వర్లు, కె. నారాయణరెడ్డి, జగదీష్, బి.జయరాముడు, బి.సోమిరెడ్డి, కౌలుట్ల, తులసి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## వామ్మో..ఇంత దారుణమా గ ృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

## లేఅవుట్ చదును పేరుతో46.28 లక్షలు డ్రా మంత్రి కొలుసు పార్థసారధి

**నెల్లూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్ 4 పల్లె వెలుగు** తోటపల్లిగూడూరు మండలం వరిగొండలో జగనన్న కాలనీ పేరుతో చేపట్టిన నిర్మాణాల్లో జరిగిన అక్రమాలను కళ్లారా చూసి విస్తుపోయిన రాష్ట్ర గ ృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, హౌసింగ్ ఎండీ రాజాబాబుతో కలిసి కాలనీని శుక్రవారం నాడు సందర్శించడంతో పాటు లబ్ధిదారులతో రాష్ట్ర మంత్రి పార్థసారధి మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పది అడుగులు ఉండాల్సిన పిల్లర్ నాలుగు అడుగులు కూడా లేకపోవడం, బబుల్ డిజైన్ ను విస్మరించడంపై ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు

గోడలు అత్యంత నాసిరకంగా ఉండటం, అనేక ఇళ్లకు పిల్లర్లు కూడా వేయకపోవడంపై అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు సగానికి పైగా బిల్లులు చేసేసుకున్నా



ఇళ్ల నిర్మాణం బేస్ మట్టం స్థాయి దాటకపోవడం, అవి కూడా కాలితో తంతే కూలిపోతుండటంపై మంత్రిఆగ్రహం వ్యక్తం చేశారు లేఅవుట్ చదును పేరుతో రూ.46.28 లక్షలు డ్రా చేసినా ఒక్క తట్ట మట్టి పోయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు మాయమాటలు చెప్పి బ్యాంకు ఖాతాల్లో పడిన నగదుకు కూడా వైసీపీ నేతలు తీసుకుని మోసం చేశారని మంత్రి ఎదుట బోరుమన్న పలువురు మహిళలు పేదలు పది కాలాల పాటు ఉండాల్సిన ఇళ్ల విషయంలో అవినీతికి పాల్పడటం చాలా నీచమైన చర్య అని, దోపీడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని రాష్ట్ర మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలపై జనాల కు అవహహన : యస్. ఐ. సత్యనారాయణ



**సీ కే పల్లి(చెన్నేకొత్తపల్లి) సత్యసాయి జిల్లా ఏప్రిల్ 4 పల్లె వెలుగు** సమాజం లో జరిగే అనేక నేరాల కు ముఖ్య కారణం ప్రజల్లో చాలా నేరల పట్ల, చట్టాల పట్ల,అవగాహన లేకపోవడం .ముఖ్యంగా సైబర్, ట్రాఫిక్, మొదలైనవి. ఇది ఇలా ఉండగా, చెన్నై కొత్తపల్లి మండలంలో గురువారం సాయంత్రం' ఎస్ఐ సత్యనారాయణ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రజలకు తెలియజేశారు. వాహనాల రికార్డులను, లైసెన్స్ లను తప్పక కలిగి ఉండాలని ప్రజల కు సూచించారు. సీటు బెల్టు లేదా హెల్మెట్లను కచ్చితంగా ధరించాలని సూచించారు.

# పారదర్శకంగా టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ



## టీడీఆర్ మేళాకు విశేష స్పందన. కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతిచీప్ బ్యూరో ఏప్రిల్ 4 పల్లె వెలుగు** మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల ధ్రువీకరణ జరుగుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. శుక్రవారంనగరపాలక సంస్థ కార్యాలయంలో టిడిఆర్ మేళాలో 27 మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి సంబంధించిన 35 మందికి ఆధార్ వాలిడేషన్ చేయడం జరిగింది 45 మందికి ప్రీఅప్రూవల్ చేసి గిఫ్ట్ డిడి ఇచ్చేందుకు అనుమతి మంజూరు చేశారు కాగా 10 74 స్థలాలు ఈ మార్గాల్లో ఉన్నాయి. ఇప్పటివరకు 443 మంది ఆస్తి యజమానులకు టిడిఆర్ బాండ్లు ఇచ్చారు. ఇంకా 626 మందికి టి డి ఆర్ బాండ్ల కోసం వేచియున్నారు నగరపాలకు సంస్థ పరిధిలో 214 మంది దరఖాస్తులు సేకరించి ఆన్లైన్లో చేయడం జరిగింది తగిన ధ్రువపత్రాలతో వచ్చిన వారికి ఈ మేళా నందు బాండ్లు పొందేందుకు అన్ని సహాయక చర్యలు చేపడతామని కమిషనర్ ఎన్ మౌర్య తెలిపారు బాండ్ల దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేళాను కమిషనర్ ప్రారంభించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి త్వరితగతిన టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు వారం రోజుల పాటు ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేళాకు విశేష స్పందన లభిస్తోందని అన్నారు. భూములు కోల్పోయిన వారి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్నామని అన్నారు. అటు తరువాత కమిటీ పరిశీలించి ఎండార్స్మెంట్ ఇస్తామని, తరువాత గిఫ్ట్ డీడ్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. గతంలో ఎక్కువ మంది నివాస యోగ్యమైన స్థలాలకు కమర్షియల్ డోర్ నంబర్ తో రిజిస్టర్ చేశారని అన్నారు. అటువంటి వాటిని, సరైన ధ్రువ పత్రాలు జతపరచని వాటిని షార్ట్ ఫాల్ చేయడం జరిగిందని అన్నారు. వీరందరూ సరైన ధ్రువపత్రాలతో వస్తే ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. భూతగాదాలు ఉన్న వాటిని మరోమారు పరిశీలించి నిర?యం తీసుకుంటారని అన్నారు. ఈ గిఫ్ట్ డీడ్ చేయించే విషయాలను తిరుపతి, రేణిగుంట సబ్




రిజిస్టర్ లకు తెలపడం జరిగిందని అన్నారు. మొదటి విడత తొమ్మిది దరఖాస్తులు పరిశీలించగా ఎనిమిది సరైన ధ్రువ పత్రాలు లేకపోవడంతో షార్ట్ ఫాల్ పెట్టామని అన్నారు. అన్ని దరఖాస్తులు సక్రమంగా ఉండి, వ్యాపార యోగ్యమైన భవనం పోవడంతో జబ్బర్ లే ఔట్ నందు ఒకటి టిడిఆర్ బాండు మాత్రం ఇచ్చామని తెలిపారు. ఈ మేళాను భూములు కోల్పోయిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని టీడీఆర్ బాండ్ల దరఖాస్తులను పరిశీలించి, మాస్టర్ ప్లాన్ రోడ్ల వారీగా వివరాలు సేకరించారు. టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన, వాలిడేషన్, రిజిస్ట్రేషన్ చేసే విధానంపై వివరించారు. ఈ మేళాలో తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్లు, డీసీపీ మహాపాత్ర, ఏసిపి లు బాలాజి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారు చేయడం నేరం




**బనగానపల్లె ఏప్రిల్ 4పల్లె వెలుగు** నాటు సారా తయారు చేయడం, సారాయిని అమ్మడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వర్ధనా దేవి తెలిపారు. నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్ రవికుమార్ మరియు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ వి రాముడు వారి ఆదేశాల మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా నాటుసారాయి వాళ్ళ కలిగే నష్టాలను వివరిస్తూ, అవగాహనా కల్పిస్తూ ప్రచారం రథం ను ప్రారంభించడమైనది, సదరు ప్రచార రథం బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల మండలములలో, విస్తృత అవగాహనా కల్పించడము జరుగుచున్నది. నాటు సారాయి కలిగి ఉండిన, అమ్మిన, రవాణా చేసిన, చట్ట పరమైన చర్యలు తీసుకొన బడును మరియు నాటు సారాయి, అక్రమ మద్యం గురించి సమాచారము ను నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ గారి సెల్ న%శీ%.8008828467 లేదా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, బనగానపల్లె న%శీ%. 9440902589 లకు తెలియజేయాలని ప్రచార రథం ద్వారా కోరారు .

# సర్పంచ్ కి మెరుగైన వైద్యం అందించాలి

**డాక్టర్ ని అడిగి తెలుసుకుని**
**పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన**
**వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి**



**పెద్ద కడుబూరు పల్లె వెలుగు ఏప్రిల్ 4** ఆదోని కృష? హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పెద్దకడుబూరు మండలం పీకలబెట్ట గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మిని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పరామర్శించి,ఆరోగ్య విషయాలను డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్న అనంతరం మెరుగైన వైద్యం అందించేలా చూడాలని సూచించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ రెడ్డి,మూకిరెడ్డి, నాగరాజు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు ఉంటే సరిపోతుంది: బీసీ కార్పొరేషన్ ఎండీ

**అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్న మల్లయ్య బట్టు**
**దరఖాస్తు ముద్రణ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో ఇవ్వాలని సూచన**
**రేషన్ కార్డు లేకుంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం జమ చేయాలని సూచన**




రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు ఉంటే చాలని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంపై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఈనాడు-ఈటీవీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డు ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డు లేనివారు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలని ఆయన సూచించారు. రాయితీ రుణాల పథకం మొత్తం నాలుగు కేటగిరీలుగా విభజించబడిందని ఆయన వివరించారు. రూ. 50 వేల పథకానికి ప్రభుత్వం 100 శాతం రాయితీని, రూ. 1 లక్ష పథకానికి 90 శాతం రాయితీని అందిస్తుందని ఆయన తెలియజేశారు.

# బోరుగడ్డ అనిల్ ను ఈ నేల 10 వరుకు రిమాండ్ కు పంపిన అనంత కోర్టు



**అనంతపురం ఏప్రిల్ 4పల్లె వెలుగు** ఆన్ డ్యూటీ పోలీస్ ఆఫీసర్ మీద చెయ్యి చేసుకోవడం, దూషించడం చట్ట ప్రకారం నేరం. అది తెలిసి తెలియక కొంతమంది ప్రజలు, రాజకీయ నాయకులు ఇలాంటి తప్పులు చేస్తూ ఉంటారు. ఇది ఇలా ఉండగా అనంతపురం మూడవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష?ను 2018 లో దూషించిన ఘటనలో బోరుగడ్డ అనిల్ పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయనకు రాజమండ్రి సెంట్రల్ జైలులో పోలీసులు అదుపులు తీసుకొని, శుక్రవారం అనంతపురానికి తీసుకొచ్చారు. నేడు అనంతపురం కోర్టులో బోరుగడ్డ అనిల్ ను హాజరు పరిచారు. అనంతపురం కోర్ట్ ఈ నెల 10 వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో తిరిగి బోరు అనిల్ ను తిరిగి రాజమండ్రి జైలుకు తరలించారు.

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

**పల్లె నిద్రలో ఎస్సై ఎం .కేశవ్**



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 4** మండల పరిధిలో ముగతి గ్రామం లో సైబర్ నేరాలు,రోడ్ ప్రమాదాలు, క్రికెట్ బెట్టింగ్ లపై ఎస్సై కేశవ్ అవగాహనా కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమాని ఉదేశించి ఎస్సై మాట్లాడుతు రోడ్ ప్రమాదాలలో జాగ్రత్తగా ఉండాలని హెల్మెంట్ కచ్చితంగా పెట్టుకొని ప్రయాణించాలని సైబర్ నేరాల పై జాగ్రత్త గా ఉండాలని క్రికెట్ బెట్టింగ్ లకు యువత పోవద్దు సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్,మాజీ సర్పంచ్ బాలరాజు, కొండారెడ్డి,ధర్మారెడ్డి,కడుబూరి,గ్రామ ప్రజలు,యువత పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ సహకారంతో పీఎం లంకను అన్ని విధాల అభివృద్ధి చేస్తాను





**భీమవరం చీప్ బ్యూరో : ఏప్రిల్ 4పల్లె వెలుగు** పీఎం లంక అభివృద్ధికి కేంద్ర ఆర్థిక మంత్రి అన్ని విధాల చర్యలు చేపట్టారని, పిల్లలను పాఠశాలకు విధిగా పంపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణ్సి పెదమైనవానిలంక డిజిటల్ భవనాన్ని, పీఎం లంక సముద్రపు కోతకు గురయ్యే ప్రాంతంలో డెలాయిట్ కంపెనీ చేపట్టనున్న ప్రాజెక్ట్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ దాసిరాజు తదితరులు ఉన్నారు. తొలుత డిజిటల్ భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ సహకారంతో పీఎం లంకను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందని, పిల్లలు మాత్రం 6,7,8 తరగతులలో డ్రాప్స్ అవ్వకూడదని, ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పిల్లలను మాత్రం చదివించాలని చాలా అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పీఎం లంక నందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పర్యవేక్షణలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులపై స్థానిక ప్రజలకు వివరించారు. పి ఎమ్ సూర్యఘర్ పథకం కింద పిఎం లంక గ్రామంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు అనువైన 100 గృహాలకు ఎంపిక చేసి సబ్సిడీతో సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేయడం మరియు డిజిటల్ భవన్ కు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15 నాటికి సోలార్ విద్యుత్ ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలని ఆదేశించారు. అలాగే రూ.40 లక్షల వ్యయంతో లైబ్రరీ భవనాన్ని, టాయిలెట్స్ నీటి సదుపాయం, ప్రహరీ గోడ నిర్మాణం, రూ.25 లక్షల వ్యయంతో అంగన్వాడి సెంటర్ నిర్మాణం, ప్రహరీ గోడ టాయిలెట్స్ నిర్మాణం, రూ.20 లక్షలతో కల్చరల్ ఓపెన్ ఆడిటోరియం ప్రహరీ గోడతో నిర్మాణంతో సహా, రూ.30 లక్షలతో మహిళా సమైక్య భవనం, రూ.40 లక్షలతో పీహెచ్సీ సబ్ సెంటర్ నుండి పడవల రేపు వరకు మరియు ఇతర ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం, రూ.20 లక్షల వ్యయంతో డిజిటల్ భవనం నుండి స్మశాన వాటిక వరకు మరియు ఇతర ప్రాంతాలకు సిసి రోడ్ల నిర్మాణాలను మొత్తం ఆరు పనులను రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. పీఎం లంక ప్రాంతం సముద్రపు కోతకు గురి కావడం, దీనిని నిరోధించడానికి డెలాయిట్ కంపెనీ ఒక కిలోమీటర్ పరిధిలో సి.ఎస్.ఆర్ ఫండ్స్.తో స్ట్రక్చర్ నిర్మించే పనులను రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టడం జరుగుతుందన్నారు. కంపెనీ పనులకు అందరూ సహకరించాలని, నిర్మాణ సమయంలో పెద్ద పెద్ద వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. గత 25 సంవత్సరాల క్రితం సముద్ర తీరంలో ఎర్ర మట్టి దిబ్బలు కనిపించేవని, సముద్రపు కోతకు గురి కావడం వలన నేడు అవి కనుమరుగయ్యాయనే విషయం మీ అందరికీ అందరికీ తెలిసిందేనన్నారు. ఇది మీ అందరి కోసం చేపట్టే గొప్ప ప్రాజెక్టుఅని, రెండున్నర కిలోమీటర్లు అడ్డుగోడ నిర్మాణం చేపట్టాలనేది ప్రతిపాదించగా, తొలుత ఒక కిలోమీటర్ పరిధిలో చేపట్టడం జరుగుతుందని, తర్వాత ఒకటిన్నర కిలోమీటర్లు పరిధిలో కూడా విస్తరించడం జరుగుతుందని తెలిపారు. నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడ నాయకర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన పీఎం లంక అభివృద్ధికి కేంద్రమంత్రి సీతారామన్ దత్తత తీసుకొని వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం ఇక్కడ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. సోలార్ ప్యానల్స్ కూడా అమర్చడంతో నిరంతర విద్యుత్ ఎటువంటి ఖర్చు లేకుండా మీకు సమకూరుతుందన్నారు. ఈ ప్రాంతపు రైతులు ఉప్పుమడులపై ఆధారపడి జీవిస్తున్నారని, వర్షాలు కారణంగా రైతులు నష్టపోతున్నారని, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ విషయమై తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ భవన్ ద్వారా నైపుణ్యాలను పెంచుకొని ప్రయోజకులు కావాలని కోరారు. అభివృద్ధికి సహకరిస్తే మీ ప్రాంతానికి మంచి ప్రాజెక్టులు వస్తాయని తెలిపారు. అనంతరం పీఎం లంక సముద్రపు కోతకు గురయ్యే ప్రాంతంలో డెలాయిట్ కంపెనీ చేపట్టనున్న ప్రాజెక్ట్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్థానిక శాసనసభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలిసి సందర్శించారు. ఈ సందరరేలో రైతులతో మాట్లాడీ సముద్రపు కోత నిరోధక కట్ట ప్రయోజనాలను వివరించి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎ.రఘునాథబాబు, డ్వామా పిడి డా.కె.సిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఎస్.ఇ కె.శ్రీనివాస్, జిల్లా టూరిజం శాఖ అధికారి అప్పారావు, సర్పంచ్ ఎం.శివకుమార్, ఇన్చార్జి తహసిల్దార్ ఐవివి సత్యనారాయణ, ఎంపీడీవో జీవీఎస్ కృష?ంరాజు, పిఆర్ ఈఈ కె.శ్రీనివాసరావు, ఏఈ డి.నాగేశ్వరరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రంఎగువ అహోబిలంలో కుండపోత వర్షం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 4 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ఎగువ అహోబిలం క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. నల్లమల కొండలలో ఏకధాటిగా గంటసేపు భారీ వర్షం కురిసింది కురిసింది. ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు, యాత్రికులు హఠాత్తుగా భారీ వర్షం రావడంతో ఇబ్బందులకు గురయ్యారు. గత కొద్ది రోజులుగా వేసవి తాపంతో అల్లాడుతున్న అహోబిలం గ్రామస్తులకు ఈ వర్షం ఎంతో ఆహ్లాదాన్ని కలిగించింది.

# దొంగతనం కేసులో 5 మంది ముద్దాయిలు అరెస్టు.



**మహానంది ఏప్రిల్ 04 పల్లె వెలుగు –** దొంగతనం కేసులో 5 మంది ముద్దాయిలను అరెస్టు చేసి నంద్యాల జేఎఫ్ సిఎం కోర్టులో హాజరు పరిచగా న్యాయమూర్తి 13 రోజులు రిమాండ్ విధించినట్లు మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 తేదీన గుర్తు తెలియని వ్యక్తులు గాజులపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కు సపోర్టుగా కిలోమీటర్ పైగా ఏర్పాటు చేసిన రూ.1,10,0000 విలువచేసే ఇనుప రాడ్లను దొంగలించారని సైట్ ఇంజనీర్ సుమంత్ కుమార్ ఫిర్యాదు చేశారని దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమన్నారు.ఇందులో భాగస్వామ్యం అయినా 5 మంది ముద్దాయిలను గుర్తించి గోపవరం గ్రామానికి చెందిన పిన్నాపురం తిరుమలేశు,నాగసరపు అశోక్ , మాచర్ల ఆది కేశవ, షేక్ సద్దాం హుస్సేన్ , ఔకు శివ అనే ముద్దాయిలను శుక్రవారం సీతారామపురం గ్రామం సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం దగ్గర అరెస్టు చేసి వారి వద్ద నుంచి 240 ఇనుప రాడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గోపవరం గ్రామానికి చెందిన చెవుల విక్రమ్ పరారీలో ఉండాడని,అతనిని అరెస్టు చేయవలసి ఉన్నదని తెలిపారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో కారు దగ్ధం

**శ్రీశైలం ఏప్రిల్ 4 పల్లె వెలుగు** శ్రీశైలం ఘాట్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ఓ కారు పూర్తిగా దగ్ధమైన ఘటన జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన కొందరు భక్తులు ఇన్నోవా కారులో శ్రీశైల మల్లన్న దర్శనార్థమై



బయలుదేరారు. చిన్నారుట్ల సమీపంలో కారు ఇంజిన్ భాగంలోని బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్తో పొగలు చెలరేగాయి. అప్రమత్తమైన భక్తులు కారులో నుంచి దిగేశారు. వెంటనే మంటలు చెలరేగి కారు అగ్నికి ఆహుతైంది.



# స్వాతి హోం అప్లయన్స్ మరియు మొబైల్స్ షోరూం ను ఆదరించండి

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 04:** దూల కేంద్రంలోని స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కాంప్లెక్స్ నందు నిర్వాహకులు ఉదుగూరు అన్నపూర?మ్మ చంద్రప్ప యాదవ్ వారి స్వాతి హోమ్ అప్లైయన్స్ మరియు మొబైల్స్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మడకశిర నియోజకవర్గ రథసారథి, నియోజకవర్గ ఇన్చార్జ్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి హాజరై వారి చేతులు మీదుగా షో రూమ్ ను ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ బస్టాండ్ కు దగ్గరగా షోరూం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని దేవుడు మంచి లాభాన్ని చేకూర్చి షోరూం నిర్వాహకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం గుండుమల తిప్పేస్వామి తో పాటు హాజరైన నాయకులందరికీ పూలమాలలు వేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ప్రోప్రేటర్ చంద్రప్ప యాదవ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తో వారి జీవన ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ అటు ప్రైవేటు కరణ చిన్న చిన్న బంకుల నుంచి షాపుల వరకు తనదైన శైలితో అందరి మనోభావాలను హక్కున చేర్చుకొని నియోజకవర్గంలోనే తిరుగులేని నాయకులకు పేరుగాంచిన మడకశిర నియోజకవర్గం గుండమల తిప్పేస్వామి చేతులు మీదుగా షోరూంను ప్రారంభించడం మాకు మా కుటుంబ సభ్యులకు ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి కే నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, కనకనపల్లి మంజు తారక్, జయ కుమార్, చెన్నప్ప మండలంలోని తెలుగుదేశం నాయకులు మరియు ప్రొప్రైటర్ చంద్రప్ప యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# సచివాలయంలో అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు





**అమరావతి చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 4 : పల్లె వెలుగు** వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారుజామున చోటు చేసుకున్న అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమయంలో చోటు చేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బ ృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిందీ లేనిది అడిగారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా లేదా అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఇటువంటి బ్యాటరీ గ్యాలరీనే రెండవ బ్లాక్‌లో అగ్నిప్రమాదానికి గురైందని సీఎంకు సీఎస్ వివరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి అపరిశుభ్రతపై అసంత ృప్తిని వ్యక్తం చేసిన సీఎం, 24 గంటల్లో చెత్తనంతా క్లీన్ చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఎక్కడా తాత్కాలికంగా కూడా చెత్త కనబడటానికి వీల్లేదని అన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలం ఏప్రిల్ 4 పల్లె వెలుగు** చైత్రమాసంలో పౌర?మి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.

ఇందులో భాగంగా శుక్రవారం అనగా (04.04.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు! సహాయక చర్యలు చేపట్టిన పంచాయతీ అధికారులు




**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 04:** మండల పరిధిలోని గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఊరి ముందర గల పంచాయతీ రాజ్ రోడ్డు కి సంబంధించి రోడ్డు కల్వర్టు పగిలిపోయి, మట్టి పూడిక నిండి పోయినందువలన, కురిసిన వర్షాలకు వర్షపు నీరు ఇళ్లలోకి చేరినందువలన , జెసిబి ను వినియోగించి రోడ్డు సిసి కల్వర్టు ను పూర్తి స్థాయిలో పెకలించి వేసి నిల్వ ఉన్న వర్షపు నీరు మొత్తాన్ని బయటకు తరలించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. అనంతరం తదుపరి పూర్తీ స్థాయిలో మురుగు నీరు మొత్తాన్ని శుభ్రం చేస్తామని మరియు కొత్తగా కల్వర్టు నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సదరు పని సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ శ్రీ రామిరెడ్డి, స్థానిక వార్డు మెంబర్ మంజునాథ్, స్థానిక నాయకులు శ్రీరాములు, దయానంద్, డీలర్ జయరామ్ , జనసేన నాయకులు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ మర్డర్ కేసులో ముద్దాయి అరెస్ట్..



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పరిధిలోగల పెసరవాయి గ్రామంలో పెసరవాయి గ్రామమలో 2021 సం. లో జరిగిన ఒడ్డు నాగేశ్వర్ రెడ్డి, ఒడ్డు ప్రతాప్ రెడ్డి, అన్నదమ్ముల డబల్ మర్డర్ కేసులో కేసులో ముద్దాయి అయిన బోయ బండపల్లి రామ మద్దిలేటి, వయస్సు 43సం, తండ్రి పేరు మద్దిలేటి, నంద్యాల జ్యూడిషల్ ఫాస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వాయిదా కు గైర్హాజరు అయినందున సదరు ముద్దాయికి కోర్టు వారు నాన్ వెలబుల్ వారెంట్ (%చీదీఔ%) ఇచ్చినందుకు సదరు ముద్దాయినీ గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి, పోలీస్ సిబ్బంది, కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్ నకు పంపడమైనదని వారు తెలపడం జరిగింది..

## నిషేధిత జాబితా లో ఉన్న చుక్కల భూములు సమస్య ల పరిష్కారానికి చర్యలు తీసుకోండి:జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 5 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యక్రమం లోని మినీ కానారేన్స్ హాల్లో శుక్రవారం అనంతపురం డివిజన్ కు సంభంచి జిల్లా స్థాయి చుక్కల భూముల ల కమిటీ, డీ ఎ లిసి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నిర్వహించడం జరిగింది. నిషేధిత జాబితా చుక్కల భూముల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వారం సమయం చే సుకొని జిల్లా స్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలియజేసారు.

## గుడిబండ వారపు పశువుల సంత 33 లక్షలకు వేలం

### వేలం దక్కించుకున్న టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్





**మడకశిర పల్లె వెలుగు ఏప్రిల్ 04:** మడకశిర నియోజకవర్గ గుడిబండ మండల మేజర్ పంచాయతీ వారపు పశువుల సంత బహిరంగ వేదం పాటు కార్యక్రమం తాజాగా స్థానిక పంచాయతీ కార్ యాలయం వారం స్థానిక సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్ అధ్యక్షతన ఎంపీడీవో గంగాధర్ యు ఆర్ డి నాగరాజు నాయక్ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ డిప్యూటీ తహసిల్దార్ గుడిబండ అమరాపురం పోలీసు ఇబ్బంది సమక్షంలో వారపు పశువుల సంత బహిరంగ వేలం పాటను ప్రారంభించగా గుడిబండ మండలం సిసి గిరి గ్రామానికి చెందిన టిడిపి జిల్లా ఎస్సీ సంఘం అధ్యక్షుడు మంజునాథ్ 33 లక్షల రూపాయలకు తగ్గించుకున్నట్లు ఈ ఓ ఆర్ డి నాగరాజు నాయక్ మరియు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మదనకుంటప్ప, జమ్మల బండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్, బూదిపల్లి జయరాం, దుర్గేష్, శశిధర్, లక్ష్మీనరసప్ప, బాలేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో కుండపోత వర్షపాతం



**అనంతపురం ఏప్రిల్ 5 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా వ్యాప్తం గా కుండపోత వర్షం కురిసింది. దాదాపు 640.4మీ. మీ వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ తెలిపారు. సింగనమల్ల 70.4,అనంతపురం అర్బన్ 48.4,తాడిపత్రి 48.4,పామిడి 45.2,కంభదురు 42.4,అనంతపురం రూరల్ 42.2,గార్లదిన్నె 39.4,రాప్తాడు 32.4పుట్లూరు 32.0,యాడికి 30.0ఆత్మకూరు 30.4,ఎల్లనూరు 24.6, బీ కే యస్ 24.2,కూడేరు 23.6,పెద్దవడుగూరు 10.2మీ. మి వర్షం కురిసింది. ఈ రేంజ్ లో వర్షం కురిస్తే జనాలకు హాయ్ ఉంటుంది. కానీ రైతన్న లకు మాత్రం పంట నష్టం,, ప్రాణ నష్టం. వాటిల్లుతుంది. మన జిల్లా లో ఐతే అతి వ ృష్టి, లేకపోతే అనా వ ృష్టి. ఏది వచ్చిన నష్టం మాత్రం రైతుకె కాదు, మనకి కూడా! ఇక ప్రభుత్వం మన అన్న దాతలను ఆదుకోవాలి. అన్న దాత సుఖీభవ.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు భారత రాజ్యాంగానికి విరుద్ధం:

### నగర మేయర్ మొహమ్మద్ వాసీమ్




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 5 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా వైసీపీ కార్యలయం లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ... ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,తన ఎం.పి. లపై కేంద్ర ప్రభుత్వం ఆధారా పడి ఉన్నపటికీ కూడా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకొనే నామ ప్రయత్నం కూడా చెయ్యలేదని విమర్శించారు.

## ఏలూరులో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి ఘనంగా నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 4 : పల్లె వెలుగు** డా. బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం ఈనెల 5వ తేదీ శనివారం ఏలూరు లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద గల డా. బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలాంకరణ జరుగుతుందని, అనంతరం 10. 30 ని.లకు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సభా కార్యక్రమం జరుగుతుందని, కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొంటారన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## కె ఎస్ ఆర్ టి సి బస్సు బోల్తా తప్పిన పెను ప్రమాదం

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 04:** మండల పరిధిలోని కె శివరం చెరువు సమీపంలో సిరా డిపోకు చెందిన కే ఏ 57 ఎఫ్ 4557 నంబరు గల కేఎస్ఆర్టిసి బస్సు శుక్రవారం ఉదయం 4గంటల 30నిమిషాలకు బోల్తా పడినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అమరాపురం పట్టణ పోలీసు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంపై వివరాలు సేకరించినట్లు తెలిసింది. బస్సులో 20 మంది దాకా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. బస్సు అమరాపురం నుండి 4 గంటలకు బయలుదేరి బెంగళూరుకు చేరుకొనే రూటు బస్సు గా ప్రయాణికులు తెలిపారు.

## మహిళా సంఘాల్లో నిధుల దుర్వినియోగం పై మాజీ ఎమ్మెల్సీ గుండుమల కు ఫిర్యాదు

### బాధ్యులైన వారి ఆస్తులు జప్తు చేపించైనా మహిళలకు న్యాయం చేపిస్తా:గుండుమల భరోసా





**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 04:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలు సమస్యలపై నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరాపురం గ్రామంలో మహిళా సంఘాల్లో నిధుల దుర్వినియోగంపై గుండుమలకు మహిళా సంఘాల సంఘ సభ్యులు గ్రామం మొత్తం మీద 20 లక్షల రూపాయల వరకు నిధులు దుర్వినియోగం అయినట్లు గోడు వినిపించుకున్నారు. ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కూడా రికవరీకి అగ్రిమెంట్ రూపంలో పంచాయతీ జరిపి తీర్మానం చేసుకున్న కూడా నగదు తిరిగి ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల జిల్లా సెర్ప్ పిడి నర్సయ్య మరియు డిఎస్పి లకు చరవాణి ద్వారా సమాచారం సేకరించుకొని త్వరలోనే బాధ్యులైన వారి ఆస్తులు జప్తు చేసిన మహిళల సంఘాల నిధులను తిరిగి మీకు అప్పగించే బాధ్యత నేను తీసుకుంటున్నానని సంఘ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, జయ కుమార్ వీరాపురం మహిళా సంఘాల సభ్యులు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించి నివేదిక అందించాలి : మంత్రి సీతక్క





**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 4 పల్లె వెలుగు** గురువారం సాయంత్రం సమయంలో ములుగు జిల్లాలోని గోవిందరావుపేట, తాడువాయి మండలంలో భారీ వర్షాలు కురిసాయి. గోవిందరావుపేట, తాడువాయి మండలాల్లో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురవడం తో పంట పొలాల్లో ఉన్న రైతుల పంటలు గాలివానకు నేలకొరిగాయి. గోవిందరావుపేట మండలం లో సుమారు రెండు గంటల పాటు భారీ వర్షం కురవడంతో వరి,మిర్చి,మొక్కజొన్న పంటలు నేలకొరిగి పంట నష్టం చోటు చేసుకుంది. బలమైన ఈదురుగాళ్ల మూలాన విద్యుత్ స్తంభాలు తిరగడంతో మండలంలోని కొన్ని గ్రామాల్లో రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గురువారం ములుగు జిల్లాలోని మంగపేట మండలం లో అత్యధికంగా 31.4 ఢిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవగా,

గోవిందరావుపేట మండలం లో 28.8 మిల్లీమీటర్ల, తాడ్వాయి మండలంలో 14 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రి సీతక్క.. ములుగు జిల్లాలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. గురువారం రాత్రి అకాల వర్షాలకు పంట నష్ట పోయిన విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క శుక్రవారం ఉదయాన్నే గోవిందరావుపేట మండలంలోని చంద్రు తండా, కర్లపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో పర్యటించి వర్షాల మూలాన పంట నష్టపోయిన పంటలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించి నివేదిక అందించాలని అధికారులను కోరారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే హర్షణీయం




**ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలను ప్రభుత్వాలు తప్పకుండా పాటించాలి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి**

**సెక్రటేరియట్ (హైదరాబాద్): ఏప్రిల్ 4 ( పల్లె వెలుగు** హెచ్ సి యు యూనివర్సిటీ యొక్క కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత, చదును చేయడం వంటి పనులను నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పాటిస్తూ, సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోగా పంపించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన కంచ గచ్చిబౌలి భూములను వన్యప్రాణులకు ఆవాస ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. హెచ్సీయూలో భూముల వేలం ఆపాలని, అలాగే యూనివర్సిటీలో ధర్నాలు చేయకూడదని ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ను వెంటనే వెనుకకు తీసుకోవాలని, ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అమానుషమని, ఇదే సమయంలో అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేసి విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. అసలు ఇట్టి భూముల్లో ప్రభుత్వం పర్యావరణ శాఖ నుంచి అనుమతి తీసుకున్నదా? చెట్ల నరికివేత కోసం అటవీ అధికారుల నుంచి అనుమతులు పొందారా? అనే అంశంపై ఇప్పటికీ న్యాయస్థానాలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోతున్నారని వారు అన్నారు. తమ తప్పులు ఎక్కడ బయటపడతాయోనని ఆందోళనతో పాలక పక్షాలు, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు తీసుకుంటున్నారని వారు అన్నారు. 2014- 23 వరకు గత ప్రభుత్వ హాయంలో 4,28,437 ఎకరాల భూమిని గత ప్రభుత్వం మాయం చేసిందని చెబుతున్న ప్రస్తుత ప్రభుత్వం అట్టి భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ఈ భూముల క్రయవిక్రయాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయం ఉన్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. 111 జీవోను పునరుద్ధరించి హిమయత్ సాగర్, గండిపేట జలాశయాల పరివాహక ప్రాంతాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీన పరచుకోవాలని వారు అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలు ప్రభుత్వానివే అంటూ హైకోర్టు, సుప్రీంకోర్టులు స్పష్టం చేసిన దరిమిలా వాస్తవ విషయాలను యూనివర్సిటీ విద్యార్థులకు, ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, అధికార ప్రతినిధి ఎస్ వి సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, అర్జున్ సింగ్, ప్రచార కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకొన్న ఆటో డ్రైవర్ బాబావాలి



**కూనుతురు (ధర్మవరం)సత్యసాయి జిల్లా ఏప్రిల్ 5 పల్లె వెలుగు** ఈ రోజుల్లో నీతి, నిజాయితీ ఎక్కడ ఉన్నాయి . అవి కేవలం సినిమాల్లో, కథల పుస్తకాలలో కనబడుతాయి. అని చాలామంది అభిప్రాయపడుతూ ఉంటారు. నిజమే అనిపిస్తుంది. కానీ అప్పుడఅప్పుడు అది నిజం కాదనిపిస్తుంది. ఇక పోతే ధర్మవరం మండలం కూనుతురు గ్రామానికి చెందిన 'బాబావలి 'తన ఆటోలో ఓ ప్రయాణికుడు సెల్ ఫోన్ మరచిపోవడం తో రూరల్ పోలీస్ స్టేషన్ శుక్రవారం అప్పగించాడు. రూరల్ యస్. ఐ. శ్రీనివాసులు విచరణ జరుపగా ఆ సెల్ ఫోన్ ఎండోమెంట్ ఆఫీసర్ చెందినదిగా గుర్తించారు. బాధితుడికి అందజేశారు. తన నిజాయితీ చాటు కొన్న ఆటో డ్రైవర్ రూరల్ యస్.ఐ. ఘనంగా సన్మానించారు.

# కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు..



**నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/4/పల్లె వెలుగు** నాగల గిద్ద మండలం షాపూర్ లో కొనసాగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులు. మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో శుక్రవారం సిసి రోడ్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెత్కర్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సుమారు 5 లక్షలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నయ్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహాలింగ పటేల్ విజయ్ కుమార్ స్వామి తదితరులు ఉన్నారు

# సన్న బియ్యంను ప్రజలు. సద్వినియోగం చేసుకోవాలి

## ఇన్చార్జి తాసిల్దార్ శివకృష్ణ.



**నాగల్ కిద్ద మండలం/ ఏప్రిల్/4/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం గొందిగామలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఇన్చార్జ్ తాసిల్దార్ శివకృష?... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యంను పంపిణీ ప్రజలు సద్యోగం చేసుకోవాలని వెంకట్ నాగల్ గిద్ద ఇన్చార్జి తాసిల్దార్ శివక ృష? అన్నారు శుక్రవారం మండల పరిధిలోని గొందిగామలో సన్న బియ్యంను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ డీలర్ సంఘం అధ్యక్షులు గడ్డే సంగిశెట్టి నాయకులు శాంతయ్య స్వామి సంజు పటేల్ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి: ఎంఎల్ఏ మురళీ నాయక్



**కేసముద్రం, ఏప్రిల్ 04 పల్లె వెలుగు :**చిన్నారులు, విద్యార్థులు సెల్ పోన్ లలో బెట్టింగ్ యాప్, ఆన్ లైన్ గేములకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, కావున పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారిని సెల్ పోన్లకు దూరంగా ఉంచాలని మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపల్ కోల రాందాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ డే లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ పాల్గొని ఐ ఎన్ టి ఎస్ యు పోటీ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ లాప్ టాప్ లు అందజేశారు. ఈ విద్యార్థులతో పాటు చాలా మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐ ఎన్ టి ఎస్ యు పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం చాలా సంతోషకరమని, ఇలాగే మరెన్నో పోటీ పరీక్షలో మంచి ఫలితాలు సాధించి స్కూల్ పేరుతో పాటు తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతులు చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ టీపిసిసి సభ్యులు దస్రు నాయక్, మార్కెట్ డైరెక్టర్ అయూబ్ ఖాన్, ఓలం రమేష్, మండల నాయకులు బండారు వెంకన్న, స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# టిజిఎస్ఆర్టిసి కార్గో ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు.



**కేసముద్రం, ఏప్రిల్ 04 పల్లె వెలుగు:** ఏప్రిల్ 6న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో జరగనున్న సీతారాముల కళ్యాణ తలంబ్రాలను టీజీఎస్ఆర్టిసి కార్గో సేవల ద్వారా పొందవచ్చు అని కేసముద్రం మార్కెట్ మాజీ డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్ తెలిపారు. శుక్రవారం కేసముద్రం స్టేషన్ లో స్వామి వారి కళ్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందరరేగా జాటోత్ హరీష్ నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 లను నగదుగా లేదా ఆన్ లైన్ ద్వారా ముందస్తుగా చెల్లించి బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓలం వీరభద్ర రావు, భూక్య నరేష్, ఎం వెంకటేశ్వర్లు, ఆంగోత్ శివలాల్, ధారావత్ అర్జున్, జన్ను శ్రీనివాస్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సింగారపు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సింగారపు సెల్ నెం: 9154298768, కార్గో ఆఫీస్ కేసముద్రం సెల్ నెంబర్: 91214 44477 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# వేసవిలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

## -బెట్టింగ్ యాప్, చెరువుల వద్ద ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రతలు పాటించండి ఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి



**నారాయణఖేడ్ /ఏప్రిల్/4/పల్లె వెలుగు ):** వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వేసవికాలంలో పిల్లలు ఈతకు చెరువులు, కుంటల వద్ద వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలన్నారు. గతంలో పిల్లలు ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన సందరాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఐపీఎల్ కొనసాగుతుందని, పిల్లలు బెట్టింగ్ యాప్ లు వాడకుండా జాగ్రత్త పాటించాలన్నారు. సెలవులలో ఇతర గ్రామాలకు వెళుతున్నప్పుడు నాణ్యమైన వస్తువులు తమ తోడు తీసుకెళ్లాలన్నారు. ఇంటి చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా బెట్టింగ్ నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచార అందించిన వారి పేర్లు కోపంగా ఉంచుతామన్నారు.

# డ్రగ్స్‌కి యువత బానిస కాకూడదు జిడిసి ప్రిన్సిపాల్ డా.రాజు



**కేసముద్రం, ఏప్రిల్ 04 పల్లె వెలుగు:** కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ లెంకల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో "డ్రగ్స్ దుష్పరిణామాలు"పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. డి.రాజు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు వారు డ్రగ్స్‌కు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరి ఒత్తిడికీ లోనవకూడదన్నారు. డ్రగ్స్ మన శరీర ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తాయని, యువత దీనికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. మానసిక స్థిరత్వం కోసం యోగా, క్రీడల వంటి సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనాలని సూచించారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. దానిని డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలతో నాశనం చేసుకోకూడదని డా.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, సి.హెచ్.మైసయ్య, గడిచెల రాజు, అలువాల యాదగిరి, ఎం.డి మున్ని, ఉడుత రవి, సోమ ప్రవీణ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల కీలక నిర్ణయం

హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు కీలక నిర?యం తీసుకున్నారు. నగరంలో మైనర్ల డ్రైవింగ్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. ఇకపై మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే, వారి తల్లిదండ్రులను లేదా వాహన యజమానులను కూడా బాధ్యులుగా పరిగణిస్తారు. మైనర్లు నడిపిన వాహనం యొక్క రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేస్తామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, వాహనం నడుపుతూ పట్టుబడిన మైనర్లు 25 సంవత్సరాలు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అనర్హులని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూడాలి





**వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి.**
**మెరుగైన వైద్య సేవలు అందించాలి.**
**వైద్యులు దేవులతో సమానం.**
**వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 పల్లె వెలుగు** పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు.

అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి

వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,

పూర? సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4పల్లె వెలుగు** బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి . ఈ నెల ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలని ఈరోజు సన్నాహక సమావేశంలో వారు పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఉద్యమకారులు మాజీ ప్రజా ప్రతినిధులు. సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది



# జ్ఞాన్ వికాస్ స్కూల్ అన్వల్ డే వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ /ఏప్రిల్/4/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం గ్రామం లో జ్ఞాన్ వికాస్ స్కూల్ వార్షికోత్సవము మరియు అన్వేల్ డే కార్యక్రమంలో పాల్గోని చిన్నారులు చేసిన కల్చరల్ ప్రోగ్రాం చిన్నారుల డాన్సు తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం. అధ్యాపక బృందం మరియు పెద్దలు మాజీ ఎంపీపీ దామా నాగన్న. వైద్యనాథ్ పాటిల్ పిసిఎస్ డైరెక్టర్. సర్దార్ మాజీ జెడ్పిటిసి. కుర్తె శ్రీనివాస్ రెడ్డి.. మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం రాథోడ్.దావీద్. బి రాజు.తదితరులు పాల్గొన్నారు




# మెరుగైన వైద్య సేవలు అందించాలి.



**వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి.**
**వైద్యులు దేవులతో సమానం.**
**వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 4 పల్లె వెలుగు)** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో నుండి పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి

జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ



అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి

వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,

పూర? సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వాహనాలు ఢీకొన్నాయి








**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 పల్లె వెలుగు .** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుకాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి .ఈ నెల ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలని ఈరోజు సన్నాహక సమావేశం అనంతరం ముఖ్య కార్యకర్తలతో కలిసి ఇంచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మామిడి అశోక్ వసంతల కూతురు ఎంగేజ్మెంట్ హాజరు కావడానికి వెళుతున్న క్రమంలో ఇంచర్ల గ్రామంలో అశోక్ ఇల్లు దాటి పోతున్న క్రమంలో సడెన్ బ్రేక్ వేయడంతో ముందు వెళ్తున్న ఇన్నోవా ను వెనకాలే వస్తున్న బొలోరా డీ కొట్టడంతో స్వల్ప గాయాలు కావడం జరిగింది. పోరిక గోవింద నాయక మాట్లాడుతూ స్వల్ప గాయాలు తగిలాయి ఎవరికి ఏమి ఇబ్బంది కాలేదని అన్నారు



# జీవన ప్రమాణాలు పెంచే విధంగా మన విద్యా విధానం ఉండాలి: రేవంత్ రెడ్డి

**ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశం**
**క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలన్న సీఎం**
**జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచన**

జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఒక పాలసీని రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యా కమిషన్, విద్యాశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.




క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలని ఆయన అన్నారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతో పాటు, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంచేలా ఈ పాలసీ ఉండాలని అన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకాడబోదని ఆయన స్పష్టం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com